

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 125 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 28 డిసెంబర్ 2024 | వెల : 4/-

# ఏఐతో చెక్

## ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్‌లో అవకతవకలను నివారించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ



- ఇంటెలిజెన్స్ టెక్నాలజీని గృహనిర్మాణ కార్పొరేషన్ వినియోగించనున్నది.
- దరఖాస్తుదారులు ఇంటి నిర్మాణం కోసం ఇచ్చిన వివరాల ఆధారంగా ఏఐ టెక్నాలజీ ఎప్పటికప్పుడు మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసే అంశాలను పోల్చి చూడాలని భావిస్తున్నది.
- ఇంటి నిర్మాణానికి అనుగుణంగా విడతల వారీగా నిధులను విడుదల చేయనున్నందున ప్రజా ధనం దుర్వినియోగం కాకూడదన్న ఉద్దేశంతో ఈ విధానాన్ని అనుసరించనున్నది.

**హైదరాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్‌లో అవకతవకలను నివారించేం దుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని గృహనిర్మాణ కార్పొరేషన్ వినియోగించనున్నది. లబ్ధిదారుల ఎంపిక మొదలు చివరి దశలో పూర్తయ్యే నిర్మాణాన్ని పరిశీలించి నిధులను విడుదల చేసేంత వరకు ఈ టెక్నాలజీని వాడుకోనున్నది. దరఖాస్తుదారులు ఇంటి నిర్మాణం కోసం ఇచ్చిన వివరాల ఆధారంగా ఏఐ టెక్నాలజీ ఎప్పటికప్పుడు మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసే అంశాలను పోల్చి చూడాలని భావిస్తున్నది. రూపొందించిన మోడల్‌కు అనుగుణంగా ఉన్నదో లేదో చూసి బిల్డర్ల(థర్డ్ పార్టీ కాంట్రాక్టర్లు)కు నిధులను గృహనిర్మాణ కార్పొరేషన్ విడుదల చేయనున్నది. క్షేత్రస్థాయిలో సర్వేయర్ల మొదలు ప్రభుత్వ సిబ్బంది వరకు ఇచ్చే ఇన్‌పుట్స్, మొబైల్ యాప్‌లో ఇండ్ల నిర్మాణ పురోగతి తదితరాలను ఛాయాచిత్రాల ఆధారంగా జియో కోఆర్డినేటర్ల వివరాలను బేరీజు వేసుకుని లోపాల్లేకుండా వ్యవహరించే ఉద్దేశంతో కొత్త సాఫ్ట్ వేర్‌కు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని జోడించనున్నది. ఇంటి నిర్మాణానికి అనుగుణంగా విడతల వారీగా నిధులను విడుదల చేయనున్నందున ప్రజా ధనం దుర్వినియోగం కాకూడదన్న ఉద్దేశంతో ఈ విధానాన్ని అనుసరించనున్నది. దరఖాస్తుల్లోని వివరాల ఆధారంగా సర్వేయర్లు పాత ఇంటిని లేదా స్థలాన్ని పరిశీలించి జియో కోఆర్డినేట్స్ మొదలు అన్ని వివరాలను సేకరించనున్నారు. వీటిని మొబైల్ యాప్‌లో పొందుపరుస్తారు. ఇది ఏఐ టెక్నాలజీతో పనిచేసే సాఫ్ట్‌వేర్‌కు అనుసంధానమై ఉంటున్నందున ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతాయి. లబ్ధిదారులు - మిగతా3లో



## తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారు

- కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు
- తెలంగాణ ప్రజాప్రతినిధులు ఇచ్చే సిఫార్సు లేఖలను టీటీడీ స్వీకరించడం లేదన్న మంత్రి
- చంద్రబాబుతో మాట్లాడగా సానుకూలంగా స్పందించారని వెల్లడి
- తెలంగాణ నుంచి టీటీడీకి అధిక ఆదాయం వస్తోందన్న తెలంగాణ మంత్రి

**అమరావతి**

తెలంగాణ మంత్రి కొండ సురేఖ తిరుమల దర్శనంపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం నుంచి నేటి వరకు తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారని విమర్శించారు. శ్రీశైలం భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామిని ఆమె శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో తెలంగాణ భక్తులకు జరుగుతున్న నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చే సిఫార్సు లేఖలను టీటీడీ స్వీకరించడం లేదని ఆరోపించారు. తెలంగాణ భక్తుల గురించి ఆంధ్రప్రదేశ్ - మిగతా3లో

# రేవంత్ ఒంటెద్దు పోకడలా?

- తాను నిర్ణయాలను ఒక్కరే తీసుకోవడం లేదు
- ముఖ్యమైన నిర్ణయాలన్నీ మంత్రి వర్గ సహచరులతో చర్చించిన తర్వాతనే నిర్ణయాన్ని వెలువరిస్తున్నారు.
- పీసీసీ చీఫ్ నుంచి కీలకమైన మంత్రుల వరకూ ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారంటే అందరినీ కలుపుకుని వెళ్లడమే ఇందుకు ప్రధాన కారణం.



**హైదరాబాద్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను నిర్ణయాలను ఒక్కరే తీసుకోవడం లేదు. ముఖ్యమైన నిర్ణయాలన్నీ మంత్రి వర్గ సహచరులతో చర్చించిన తర్వాతనే నిర్ణయాన్ని వెలువరిస్తున్నారు. అయితే ఈ నిర్ణయాలు పార్టీకి బలోపేతానికి ఉపయోగపడతాయా? లేదా? అన్నది పక్కన పెడితే ఏకపక్షంగా మాత్రం నిర్ణయం తీసుకోవడం లేదు. ప్రధానంగా ముఖ్యమైన అంశాల విషయంలో రేవంత్ అందరి అభిప్రాయాలను తీసుకునే ముందుకు వెళుతున్నారని నేతలే చెబుతున్నారు. అందుకే నేతల నుంచి ఆయన నిర్ణయాలకు మద్దతు ఎక్కువగా కనిపిస్తుంది. పీసీసీ చీఫ్ నుంచి కీలకమైన మంత్రుల వరకూ ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారంటే అందరినీ కలుపుకుని వెళ్లడమే ఇందుకు ప్రధాన కారణం.. ప్రధానంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఈ ఫార్ములా కారు రేస్ విషయంలో కేసు నమోదు చేయడం కూడా మంత్రి వర్గ సమావేశంలోనే చర్చించి వారిని ఒప్పించగలిగారు. అయితే కేటీఆర్ ను అరెస్ట్ చేస్తే సానుభూతి వస్తుందని ఒకరిద్దరు - మిగతా3లో



## ఆర్థిక వ్యవస్థను ఒక మలుపు తిప్పిన మన్మోహన్ సింగ్

- బంగారాన్ని తాకట్టు పెట్టి.. దేశ దిశను మార్చేసిన మన్మోహన్ సింగ్
- దేశానికి సరికొత్త దశ, దిశ చూపిన ప్రధానిగా రికార్డులోకి ఎక్కారు
- ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గట్టెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు.

## ఈ నెల 29 వరకు శబరిమల అయ్యప్ప ఆలయం మూసివేత

- ముగిసిన మండల దీక్షల సీజన్
- నిన్న మండల పూజ అనంతరం ఆలయం మూసివేత
- ఈ నెల 30న తిరిగి తెరుస్తామన్న ఆలయ వర్గాలు
- జనవరి 14న మకర విళక్కు



## మన్మోహన్ సింగ్‌కు శ్రద్ధాంజలి ఘటించేందుకు సీడబ్ల్యూసీ సమావేశం



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శ్రద్ధాంజలి ఘటించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమైంది. కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్మన్ సోనియాగాంధీ లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ తోపాటు ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. మన్మోహన్ సింగ్ మృతికి సీడబ్ల్యూసీ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. సీడబ్ల్యూసీ నేతలు మన్మోహన్ మృతికి సంతాపంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

## వర్చువల్ విధానంలో నాంపల్లి కోర్టుకు అల్లు అర్జున్

- అసలు అల్లు అర్జున్ ఈ రోజు స్వయంగా కోర్టు ముందు హాజరవుతారు
- శాంతి భద్రతల నేపథ్యంలో వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరపు న్యాయవాదులు కోర్టును అభ్యర్థించారు
- వారి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన న్యాయస్థానం వర్చువల్ విధానంలో హాజరయ్యేందుకు అనుమతి



**హైదరాబాద్**

సంధ్య థియేటర్ ఘటనలో పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ శుక్రవారం నాంపల్లి కోర్టుకు వర్చువల్‌లో విధానంలో హాజరవుతారు. అసలు అల్లు అర్జున్ ఈ రోజు స్వయంగా కోర్టు ముందు హాజరవుతారని అనుకున్నారు. అయితే శాంతి భద్రతల నేపథ్యంలో వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరపు న్యాయవాదులు కోర్టును అభ్యర్థించారు. వారి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన న్యాయస్థానం వర్చువల్ విధానంలో హాజరయ్యేందుకు అనుమతి ఇచ్చింది. దీంతో కోర్టులో వాదనలు జరుగుతున్నాయి. కాగా అల్లు అర్జున్‌కు న్యాయస్థానం విధించిన - మిగతా3లో

# కొరడాతో కొట్టుకుని బీజేపీ అధ్యక్షుడి నిరసన

అన్నా యూనివర్శిటీలో ఓ విద్యార్థినిపై లైంగిక వేధింపుల కేసులో న్యాయం చేయాలంటూ తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కె. అన్నామలై వినూత్నంగా నిరసన తెలియజేశారు. ఈ క్రమంలో స్వయంగా ఆయన తన ఇంటి బయట ఆరు కొరడా దెబ్బలు కొట్టుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు తాను చెప్పులు వేసుకోనని, చెప్పులు లేకుండా నడుస్తానని అన్నామలై సవాల్ చేశారు. అధికార పార్టీ ఈ కేసును క్రమంగా పక్కదారి పట్టించేలా చేస్తుందని వ్యాఖ్యానించారు.

బయటనే నిందితుడు

ఈ నిరసన చర్యలో అన్నామలై తన ఆగ్రహాన్ని, రాష్ట్రంలో ఉన్న డీఎంకే ప్రభుత్వంపై వ్యతిరేకతను వ్యక్తం చేశారు. దీంతో అన్నా యూనివర్శిటీలో లైంగిక వేధింపుల కేసు పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో నిందితుడు ఇంకా బయట ఉన్నప్పటికీ, న్యాయపరమైన చర్యలు ఆలస్యం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ నాయకుడు అన్నామలై ఈ కేసులో న్యాయం కావాలని పట్టు పట్టారు. ఈ కేసులో నిందితుడు డీఎంకే నాయకులతో సంబంధం ఉన్నట్లు అన్నామలై ఆరోపించారు. ఆయన నిందితుడితో ఉన్న ఫొటోల్ని ప్రదర్శించి, డీఎంకే విద్యార్థి విభాగం ఆధిపత్యంలో ఉన్న ఓ ఆఫీస్ బేరర్ అని పేర్కొన్నారు.

**సోషల్ మీడియాలో కామెంట్లు**

దీనికి తోడు నిందితుడు డీఎంకే అధికార పార్టీకి సంబంధించిన ప్రజా నాయకుడని అన్నామలై పేర్కొన్నారు. ఈ ఘటనపై అనేక మంది సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. తమిళనాడు న్యాయశాఖ మంత్రి ఎస్. యూనివర్సిటీ విద్యార్థినిపై లైంగిక వేధింపుల కేసులో



నిందితుడు డీఎంకే పార్టీ ప్రాథమిక సభ్యుడు కాదని రేగుపతి అన్నారు. ఆ 37 ఏళ్ల నిందితుడిపై ఇప్పటికే కనీసం 10 క్రిమినల్ కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడు జ్ఞానశేఖరన్ బాధితురాలిని బెదిరించాడని, ఆమె తనను కలవడానికి రావాలని చెప్పాడని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా జాతీయ మహిళా కమిషన్ ఈ ఘటన విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

**మహిళా కమిషన్ ఆదేశాలు**

ఇదిలా ఉండగా జాతీయ మహిళా కమిషన్ ఈ ఘటన విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ క్రమంలోనే నిందితుడు జ్ఞానశేఖరన్‌పై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌ల కాపీలు, అటువంటి కేసులలో తీసుకున్న చర్యల వివరాలను పంపాలని కమిషన్ డీజీపీని కోరింది. బాధితురాలి గుర్తింపు వివరాలను పోలీసులు బహిరంగపరిచారని, బాధితురాలి గుర్తింపును వెల్లడించినందుకు ఆయా పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ పేర్కొంది. దీంతోపాటు ఎఫ్ఐఆర్ కాపీల ద్వారా బాధితురాలి సమాచారాన్ని పోలీసులు వెల్లడించడాన్ని ఏఐఏడీఎంకే, బీజేపీ, సీపీఐ(ఎం) సహా పలు పార్టీలు ఖండించాయి.

# తెలుగు రాష్ట్రాలపై సింగ్ ముద్ర

**హైదరాబాద్ :** మన్మోహన్ సింగ్‌కు తెలుగు రాష్ట్రాలతో విడదీయలేని అనుబంధం ఉంది. ప్రధానిగా పేదలకు ఉపయోగపడే పథకాలను తీసుకొచ్చారు మన్మోహన్ సింగ్. పేదలు పస్తులు ఉండొద్దన్న ఉద్దేశంతో పనికి ఆహార పథకాన్ని ప్రవేశపెట్టారు. ఆ పథకాన్ని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రారంభించారు. అనంతపురంలో ఉపాధి హామీ పథకాన్ని లాంచ్ చేశారు మన్మోహన్ సింగ్. ఈ పథకం యూపీఏ ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చి పెట్టింది. అలాగే పేదల కడుపు నింపింది.మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కాంగ్రెస్ ఏపీ నేతలు తీవ్రంగా వ్యతిరేకించారని.. కేంద్ర కేబినెట్‌లో ఉన్న ఏపీ నేతలు రాజీనామా చేస్తామన్నా మన్మోహన్ సింగ్ వెనక్కి తగ్గలేదన్నారు హస్తంపార్టీ నేతలు. పార్లమెంట్‌లో రచ్చజరిగినా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు మన్మోహన్ సింగ్. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పాస్ చేయించేందుకు మన్మోహన్ సింగ్ కీలక భూమిక పోషించారన్నారు అప్పటి కేంద్రహోంమంత్రి షిండే .కాంగ్రెస్ అధికారం కోల్పోయాక విభజన సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేశారు మన్మోహన్ సింగ్. విభజన హామీలన్నీ కేంద్రం నెరవేర్చాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనన్నారు మన్మోహన్ సింగ్. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే తప్పకుండా ప్రత్యేక హోదా ఇచ్చేవాళ్లమన్నారు.మన్మోహన్ సింగ్ మరణం పట్ల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాలకు, పాఠశాలలకు సెలవు ప్రకటించారు తెలంగాణ సీఎం. మరోవైపు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్ కృషి ఎప్పటికీ మరవలేమన్నారు బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

**ప్రముఖుల సంతాపం**

ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి తీవ్రగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. ఆయన ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో



ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపకుడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధాన మంత్రిగా ఆయన దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని అన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ క్రమంలో దేశ ప్రధాని మోదీతోపాటు పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా ఆయన మృతిపట్ల సంతాపం తెలిపారు.

**ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం**

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణ వార్త తీవ్రగ్భ్రాంతికి గురిచేసిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విజ్ఞానం, వినయం, నిబద్ధతకు మన్మోహన్ సింగ్ ప్రతీకని కొనియాడారు. 1991లో ఆర్థిక మంత్రిగా తీసుకొచ్చిన సంస్కరణల నుంచి ప్రధానమంత్రిగా దేశానికి వెలకట్టలేని సేవలందించారని కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు.

**ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంతాపం**

మన్మోహన్ మృతిపట్ల ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంతాపం తెలిపారు. భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ దివంగతులయ్యారని తెలిసిగ్భ్రాంతికి లోనయ్యాన న్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని, దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణల ఆద్యులలో ఆయన ఒకరని కొనియాడారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, యూజీసీ ఛైర్మన్‌గా విశిష్ట సేవలందించిన ఆయన ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మన్మోహన్ సింగ్ హయాంలో చేపట్టిన సంస్కరణల వల్ల మన ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కింది. ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవని కొనియాడారు. మన్మోహన్ సింగ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌గ్భ్రాంతి**

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌గ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం తీరని లోటని అన్నారు. భారత ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగడం చారిత్రక సందర్భం అని కేసీఆర్ అన్నారు. ఈ మేరకు కేసీఆర్ సంతాపం ప్రకటించారు.

**ఏపీ మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం**

భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మరణం పట్ల మాజీ సీఎం, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం దేశానికి తీరని లోటన్నారు. పదేళ్లపాటు దేశ ప్రధానిగా గొప్ప సేవలందించారని ప్రశంసించారు. ఆర్బీఐ గవర్నర్‌గా, ఆర్థిక మంత్రిగా ఆర్థిక సంస్కరణలతో దేశ పురోభివృద్ధికి ఎంతగానో కృషిచేశారన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వ శాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ ఛైర్మన్‌గా.. ఇలా ఎన్నో బాధ్యతలు నిర్వహించిన మన్మోహన్ సింగ్ గొప్ప మేధావి అని కొనియాడారు. దేశంలో పేదరికాన్ని పారదోలేందుకు డాక్టర్ మన్మోహన్ సింగ్ అసమాన సేవలందించారని, ఆయన కలకాలం ప్రజల గుండెల్లో నిలిచిపోతారన్నారు. ఏ బాధ్యత నిర్వహించినా.. ప్రతి చోటా తనదైన ముద్ర కనబర్చారని గుర్తు చేశారు. ఆయన దార్శనికత ఎప్పటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. మన్మోహన్‌సింగ్ మృతితో దేశం ఒక మహా నాయకుడిని కోల్పోయిందన్నారు. ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఆర్థిక వ్యవస్థను ఒక మలుపు తిప్పిన మన్మోహన్ సింగ్

**న్యూఢిల్లీ :** భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఒక మలుపు తిప్పిన ఆర్థిక మంత్రిగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చరిత్రలో నిలిచిపోయారు. దేశ ఆర్థికాభివృద్ధిలో ఆయన తనదైన ముద్ర వేశారు. దేశానికి సరికొత్త దశ, దిశ చూపిన ప్రధానిగా రికార్డులోకి ఎక్కారు మన్మోహన్ సింగ్. సరళీకరణ, ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ అనే మూడు విభాగాల్లో కీలక మార్పులు తీసుకొచ్చారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గట్టెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు.

దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో అప్పటి ఆర్థిక మంత్రిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ సాహసోపేతమైన నిర్ణయం దేశ దిశను మార్చేసింది. భారతదేశాన్ని రక్షించడానికి ఆర్బీఐ(రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా)కి చెందిన 44 టన్నుల బంగారాన్ని తాకట్టు పెట్టి చరిత్ర సృష్టించారు. నిజానికి 1991లో భారతదేశ విదేశీ మారకద్రవ్య నిల్వలు కేవలం 1.2 బిలియన్ డాలర్లకు తగ్గాయి. ఈ నిల్వ కేవలం మూడు వారాల దిగుమతులకే సరిపోతుంది. గల్ఫ్ యుద్ధం ముడి చమురు ధరల పెరుగుదలకు దారితీసింది. ఇది భారతదేశంపై దిగుమతుల ఒత్తిడిని మరింత పెంచింది. భారతదేశం వివిధ అంతర్జాతీయ సంస్థల నుంచి భారీ రుణాలు తీసుకుంది. దాని కోసం తిరిగి చెల్లించడానికి విదేశీ మారకద్రవ్యం నిండుకున్నాయి.

**ఇక తప్పని పరిస్థితుల్లో బంగారం తాకట్టు..!**



1980లలో తీసుకున్న ఆర్థిక విధానాలు భారతదేశాన్ని అప్పుల్లోకి, అధిక ఆర్థిక లోటులోకి నెట్టాయి. అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో ఆర్థిక మంత్రిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో భారత్ 44 టన్నుల బంగారాన్ని తాకట్టు పెట్టింది. ఈ బంగారాన్ని స్విట్జర్లాండ్, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు పంపారు. ఇది భారతదేశానికి %వి%600 మిలియన్ల రుణాన్ని పొందేందుకు సహాయపడింది. ఈ డబ్బును విదేశీ అప్పులు చెల్లించడానికి, దిగుమతులు నిర్వహించడానికి ఉపయోగించారు. బంగారాన్ని తాకట్టు పెట్టడం అవమానకరమైన పరిస్థితిగా పరిగణించారు. ఎందుకంటే బంగారం భారతదేశం ఆర్థిక శ్రేయస్సు, సాంస్కృతిక చిహ్నం. ఈ నిర్ణయం ప్రజలతోపాటు రాజకీయ నాయకుల్లో విమర్శలు ఎదుర్కొంది. ఇది కఠినమైన చర్య అయినప్పటికీ, ఇది భారతదేశ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి సహాయపడింది.

**ఆర్థిక సరళీకరణ ప్రక్రియ ప్రారంభం..**

బంగారాన్ని తాకట్టు పెట్టిన తర్వాత, మన్మోహన్ సింగ్ 1991లో భారత ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి ఆర్థిక సరళీకరణ ప్రక్రియ ప్రారంభించారు. ప్రపంచ పెట్టుబడులు, పోటీకి భారత మార్కెట్లు ద్వారాలు తెరిచాయి. లైసెన్స్ రాజ్ రద్దు చేశారు. విదేశీ కంపెనీలు భారత మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు అనుమతించారు. దిగుమతి-ఎగుమతి నియమాలు సరళీకృతం చేశారు. ఆ తర్వాత భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందింది. భారతదేశం అభివృద్ధి చెందుతున్న ప్రపంచశక్తిగా చూడటం ప్రారంభించింది.

బంగారాన్ని తనఖా పెట్టడం భారతదేశ చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టం. మన్మోహన్ సింగ్ తీసుకున్న ఈ నిర్ణయం వల్లనే భారతదేశం నేడు బలమైన, స్థిరమైన ఆర్థిక శక్తిగా మారింది.

## కాలవలో పడిన బస్సు.. 8 మంది మృతి




**పంజాబ్ :** పంజాబ్‌లోని బఠిండాలో వంతెన రెయిలింగ్‌ను ఢీ కొని.. బస్సు కాల్వలో పడిపోయింది. ఈ ఘటనలో 8 మంది ప్రయాణికులు మరణించారు. మరో 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. బఠిండాలోని షాహిద్ బాయ్ మాన్ సింగ్ సివిల్ ఆసుపత్రిలో వారంతా చికిత్స పొందుతున్నారని ఉన్నతాధికారులు వెల్లడించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. అయితే ఈ ప్రమాదం జరిగిన సమయంలో ఐదుగురు మరణించగా.. మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని వివరించారు. ఎన్‌డీఆర్ఎఫ్, పోలీసులు, స్థానికుల సహాయంతో సహాయక చర్యలు కొనసాగుతోన్నాయన్నారు. తల్వాండి సాబో నుంచి బఠిండా నగరానికి వస్తుండగా ఈ బస్సు ప్రమాదానికి గురైందని తెలిపారు. అయితే మృతులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నామని జిల్లా అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బఠిండాలో భారీ వర్షం కురుస్తుందన్నారు. మరోవైపు ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో.. బస్సులో ప్రయాణికుల సంఖ్య భారీగా ఉన్నట్లు తెలుస్తోంది.

## ఈ నెల 29 వరకు శబరిమల అయ్యప్ప ఆలయం మూసివేత




దేశంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన శబరిమల అయ్యప్ప ఆలయంలో మండల దీక్షల సీజన్ ముగిసింది. నిన్న మధ్యాహ్నం మండల పూజ అనంతరం ఆలయం మూసివేశారు. ఈ నెల 29 వరకు ఆలయం మూసి ఉంచుతామని, తిరిగి మకర విళక్కు సీజన్ కోసం డిసెంబరు 30న సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని తెరుస్తామని దేవస్థానం వర్గాలు వెల్లడించాయి. జనవరి 14న మకర విళక్కు పర్వదినం సందర్భంగా లక్షలాదిగా అయ్యప్ప భక్తులు శబరిమలకు తరలివస్తారు. కాగా, ఈ ఏడాది అయ్యప్పస్వామిని 32,39,756 మంది దర్శించుకున్నారు. గతేడాది 28,42,447 మంది స్వామివారి దర్శనం చేసుకున్నారు.

## ముంబై పేలుళ్ల సూత్రధారి అబ్దుల్ రెహ్మాన్ మక్కి మృతి



**న్యూఢిల్లీ:** ముంబై పేలుళ్ల సూత్ర ధారి హఫీజ్ సయీద్ బావమరిది, నిషేధిత జమాత్-ఉద్-దవా డిప్యూటీ చీఫ్ హఫీజ్ అబ్దుల్ రెహ్మాన్ మక్కీ శుక్రవారంనాడు లాహోర్‌లో గుండెపోటుతో మృతిచెందాడు. గత కొన్ని రోజులుగా మక్కీ తీవ్ర అస్వస్థతతో ఉన్నారని, లాహోర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో డయాబెటిస్‌కు చికిత్స పొందుతున్నారని జేయూడీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈరోజు తెల్లవారు జామున గుండెపోటు రావడంతో ఆసుపత్రిలో కన్నుమూసినట్టు పేర్కొంది. జేయూడీ చీఫ్ హఫీజ్ సయీద్ బావమరిది అయిన మక్కీకి 2020లో ఉగ్రవాదులకు నిధులు సమకూర్చారనే కారణంగా యాంటీ-టెర్రరిజం కోర్టు ఆరు నెలల పాటు జైలుశిక్ష విధించింది. ఈ కేసులో జైలుశిక్ష పడిన తర్వాత ఆయన ఎక్కువగా ప్రచారంలో లేరు. పాకిస్థాన్ భావజాలానికి మక్కీ ప్రతిబింబాస్తాడని ఒక ప్రకటనలో పాకిస్థాన్ ముతహిద ముస్లిం లీగ్ (పీఎంఎంఎల్) ఒక ప్రకటనలో పేర్కొంది. ఐక్యరాజ్యసమితి 2023లో మక్కీని అంతర్జాతీయ టెర్రరిస్టుగా ప్రకటించింది. ఆయన ఆస్తులను స్తంభింపజేయడంతో పాటు ఆయన ప్రయాణాలపై నిషేధం విధించింది. కాగా, భారత్‌లోని రామ్‌పుర, ఎర్రకోట, ముంబై ఉగ్రదాడుల్లో కూడా మక్కీ కీలక పాత్ర వహించాడు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భారత ఆర్థికవ్యవస్థకు రూపశిల్పి : మాజీ రాష్ట్రపతి



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తీవ్ర సంతాపం తెలియజేశారు. మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక వ్యవస్థకు రూపశిల్పి అని ఆయన అభివర్ణించారు. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటు మాత్రమే కాదని, వ్యక్తగతంగా తనకు కూడా లోటేనని అన్నారు. ఆయన తనకు చాలాకాలంగా తెలుసని, పొలైట్‌నెస్‌కు ఆయన గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. ఆయన భారత ఆర్థిక వ్యవస్థకు రూపశిల్పిగా తాను భావిస్తానని, తాను ఆయనకు నివాళులు అర్పిస్తున్నానని రామ్‌నాథ్ కోవింద్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక సెల్ఫీ వీడియోను రిలీజ్ చేశారు. వృద్ధాప్య సంబంధ అనారోగ్యంతో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం సాయంత్రం ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో కన్నుమూశారు.

# వర్చువల్ విధానంలో నాంపల్లి కోర్టుకు అల్లు అర్జున్


-మొదటిపేజీ తరువాయి

14 రోజుల రిమాండ్ ఈరోజుతో పూర్తి కాగా.. వ్యక్తిగతంగా విచారణకు ఆయన హాజరుకావాల్సి ఉంది. ఇదే కేసులో అల్లు అర్జున్‌కు హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ రోజు నాంపల్లి కోర్టులో అల్లు అర్జున్ హాజరై హైకోర్టు బెయిల్ మంజూరు చేసినట్లు ఆయన తెలపాల్సి ఉంది. సెక్యూరిటీ సమస్య కారణంగా ఆయన వర్చువల్‌లో విధానంలో హాజరవుతారు.. కాగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు ఈనెల 13వ తేదీ (శుక్రవారం) అరెస్ట్ చేశారు. అల్లు అర్జున్ నటించిన పుష్పా - 2 సినిమా చూసేందుకు వచ్చి అక్కడ జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతిచెందిన ఘటన తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో ఇప్పటికే ముగ్గురిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. సంధ్యా థియేటర్ యజమానితోపాటు మేనేజర్‌ను అరెస్టు చేశారు. సరైన భద్రతా చర్యలు చేపట్టని సెక్యూరిటీ మేనేజర్‌ను కూడా అరెస్టు చేశారు. ముగ్గురిని అరెస్టు చేసి చిక్కడపల్లి పోలీసులు



రిమాండ్‌కు పంపించారు. ఈ ఘటనపై పోలీసులు సంచలన విషయాలు మీడియా ముందుకు తెచ్చిన విషయం తెలిసిందే. నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో నిందితుడు, సినీ హీరో అల్లు అర్జున్‌కు తెలంగాణ హైకోర్టు నాలుగు వారాల మధ్యంతర బెయిల్ ప్రసాదించింది. ఈ కేసులో ఆయన అరెస్టయి జైలుకు వెళ్లిన కొద్ది గంటల్లోనే బెయిలు లభించింది. అలాగే ఈ ఘటనలో అరెస్టు అయిన ముగ్గురికి బెయిల్ ఇచ్చింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట సంఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా, ఆమె కుమారుడు తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. హత్య చేసే ఉద్దేశంతో దాడి చేయడం, ఉద్దేశ పూర్వకంగా పదునైన ఆయుధాలతో దాడి చేయడం వంటి సెక్షన్లు ప్రస్తుత కేసుకు వర్తించవని హైకోర్టు పేర్కొంది. నిర్లక్ష్యం వల్ల మరణం జరిగిందనుకున్నా ఆ నేరానికి పడే గరిష్ఠ శిక్ష ఐదేళ్లే కాబట్టి బెయిల్‌కు పిటిషనర్ అల్లు అర్జున్ అర్హుడని పేర్కొంది. ఏడేళ్లలోపు జైలుశిక్ష పడే కేసుల్లో అరెస్ట్ అవసరం లేదు కాబట్టి.. ఇది బెయిలబుల్ కేసేనని జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ధర్మాసనం పేర్కొంది.

# ఏఐతో చెక్




-మొదటిపేజీ తరువాయి

పేర్కొన్న చిరునామా ప్రకారం ఇంటి నిర్మాణం జరుగుతున్నదా? పునాది నుంచి శ్లాబ్ లేదా రేకుల పైకప్పు వరకు మోడల్ ప్రకారమే ఉన్నదా? ఎంపికైన లబ్ధిదారులకు చెందిన ఇండ్లేనా? ఇలాంటి అంశాలను ధృవీకరించుకోడానికి ఒకవైపు క్షేత్రస్థాయి సిబ్బంది ఇచ్చే వివరాలు, మరోవైపు మొబైల్ ద్వారా తీసుకున్న ఫోటోలను మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయడం, వాటి జియో ఫెన్సింగ్ కో ? ఆర్డినేట్స్ సరిపోతున్నాయా? ఇలా మొత్తం నాలుగు దశల్లో ఏఐ టెక్నాలజీ పరిశీలిస్తుందిఇంటి అవసరాల కోసం జరుగుతున్న నిర్మాణమో కాదో కూడా వివిధ కోణాల్లోంచి సిబ్బంది తీసే ఫోటోల ఆధారంగా సాఫ్ట్‌వేర్ నిర్ధారిస్తుంది. ఈ ఫోటోలను ఎలా తీయాలో నిర్దిష్టమైన అవగాహనను సిబ్బందికి శిక్షణ ద్వారా ఉన్నతాధికారులు అందజేస్తారు. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం ఇండ్ల నిర్మాణం పారదర్శకంగా జరగడం, లబ్ధిదారులకు న్యాయం జరగడం, ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా చూడడం, ప్రభుత్వ పథకం పక్కదారి పట్టకుండా చెక్ పెట్టడం, టార్గెట్ ప్రకారం వేగవంతంగా నిర్మాణ ప్రక్రియను పూర్తి చేయడం, ఇలా బహుళ ప్రయోజనాలను ఉద్దేశించి గృహనిర్మాణ శాఖ ఆర్టిఫిషియల్ టెక్నాలజీకి శ్రీకారం చుడుతున్నది. ఇండ్ల నిర్మాణంతో సంబంధం ఉన్న వివిధ విభాగాల అధికారులు ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా ఎప్పటికప్పుడు పనుల పురోగతిని తెలుసుకోడానికి ఏఐ టెక్నాలజీ దోహదపడనున్నది. అవసరమైన అనుమతులు ఇవ్వడం మొదలు లబ్ధిదారులకు వీలైనంత వేగంగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసి ఇవ్వడం ఈ ప్రక్రియలో కీలకమైన భాగం. దరఖాస్తులు వచ్చిన వెంటనే ఆ స్థలాన్ని లేదా పాత ఇంటిని గుర్తించడం, పునాది మొదలు శ్లాబ్ లేదా రేకుల పైకప్పు వరకు, ఇంటి గోడలు, ఇంటి విస్తీర్ణం, ఖాళీ స్థలం, అప్రూవ్ చేసిన డిజైన్, ఇలా అన్నింటినీ ఈ సాఫ్ట్‌వేర్ గుర్తిస్తుంది. ఒక్కో అంశాన్ని గుర్తించడానికి నిర్దిష్టమైన మార్గదర్శకాలను సాఫ్ట్‌వేర్‌లో పొందుపర్చాలని గృహనిర్మాణ శాఖ భావిస్తున్నది. ఇలాంటి వివరాలన్నీ ఎప్పటికప్పుడు ఫీల్డ్ స్టాఫ్ మొబైల్ యాప్‌లో పొందుపరిచే వివరాల ఆధారంగా సాఫ్ట్‌వేర్‌లో అప్‌డేట్ అవుతాయి. దీంతో ఏ గ్రామంలో ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయి, లబ్ధిదారుల వివరాలు, ప్రస్తుతం నిర్మాణం ఏ దశలో ఉన్నదో తెలుస్తుంది. వీటికి అనుగుణంగా గృహనిర్మాణ శాఖ ఎంత మొత్తంలో బిల్డర్ (కాంట్రాక్టర్)కు నిధులు విడుదల చేయాలో విధాన నిర్ణయం తీసుకుంటుంది. కేవలం డబ్బుల కోసమే ఇంటి నిర్మాణం చేసినట్లు నమ్మించి గృహావసరాలకు బదులుగా ఇతరాలకు వినియోగించే తప్పుడు విధానాలకు చెక్ పెట్టడానికి వెసులుబాటు లభిస్తుంది. ఒక్కో దశలో ఇంటి నిర్మాణానికి సంబంధించిన ఫోటోలను ఏ కోణం నుంచి ఎలా తీయాలో, సాఫ్ట్‌వేర్‌కు పనికొచ్చేలా మొబైల్ యాప్‌లో ఎలా అప్‌లోడ్ చేయాలో సిబ్బందికి శిక్షణ కూడా ఇవ్వడం ఏఐ టెక్నాలజీ వినియోగంలో ఒక భాగం.

# యాదగిరిగుట్ట పాలక మండలి ఎప్పుడు

**నల్గొండ :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం రూ.1,250 కోట్లతో యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయాన్ని పునర్మించింది. ఎన్నో విశేషాలతో కొండపై పాంచనరసిం హుల ఆలయ పునర్నిర్మాణం, విస్తరణ పనులు పూర్తయ్యాయి. ఉద్ఘాటన తర్వాత ఆలయానికి భక్తుల తాకిడి పెరిగిపోతోంది. నిత్యం వేలాది మంది.. సెలవు రోజుల్లో 50వేల మందికి పైగా భక్తులు వరకు ఆలయాన్ని సందర్శించి, పలు కైంకర్యాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ తిరుపతిగా భారీస్థాయిలో అభివృద్ధి చేసి ఆలయ పరిపాలనా విధానాన్ని మార్చాలని గత ప్రభుత్వం యోచించింది. ఆలయ ఉద్ఘాటన తర్వాత గత ప్రభుత్వం ఎలాంటి మండలిని ఏర్పాటు చేయలేదు. యాదగిరిగుట్ట నర్సన్న ఆలయానికి దాదాపుగా దశాబ్దంన్నర నుంచి పాలక మండలి లేదు. చివరిసారిగా 2008లో ఏర్పడిన ధర్మకర్తల మండలి 2010 వరకు కొనసాగింది. 2010 నుంచి 2024 వరకు దాదాపుగా 14 ఏళ్లుగా పాలక మండలి లేకుండానే ఆలయ నిర్వహణ జరిగింది. ప్రత్యేక అధికారి పాలనలోనే ఆలయ పునర్నిర్మాణం జరిగింది. అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్.. ఆలయ నిర్వాహణ సక్రమంగా సాగేలా టీటీడీ తరహాలో యాదగిరిగిరిగుట్టకు ప్రత్యేక ఆలయ మండలిని ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేసింది. యాదగిరిగుట్ట అభివృద్ధిపై అధికారులతో సమీక్షలు నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి పాలకమండలిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చైర్మన్‌గా అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి వ్యవహరిస్తున్నారు. వంశపారంపర్య ధర్మకర్త లేదా కుటుంబ సభ్యుడు మాత్రమే ఆలయ బోర్డ్ చైర్పర్సన్ పనిచేయడానికి అర్హులని ఆలయ వ్యవహారాలు తెలిసిన వారు చెబుతున్నారు. వంశ పారంపర్య ధర్మకర్త కుటుంబంలో సభ్యుడు కాని వ్యక్తిని ఆలయ బోర్డు చైర్పర్సన్ గా నియమించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ధర్మకర్త కుటుంబంలో సభ్యుడితోపాటు18 నుంచి 20 సభ్యులతో పాలక మండలిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు ఏర్పాటుతో ఆలయం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందనున్నదని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చెబుతున్నారు. పాలక మండలి ఏర్పాటుకు 1987 నాటి తెలంగాణ ధార్మిక, హిందూ మత సంస్థలు, ఎండోమెంట్స్ చట్టాన్ని ప్రభుత్వం సవరించాల్సి ఉంటుంది. యాదగిరిగుట్ట ఆలయ చట్టానికి నిర్దిష్ట సవరణ చేసి.. ధర్మకర్త కాని కుటుంబ సభ్యుడిని బోర్డు చైర్పర్సన్ నియమించాలని



కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం తెలంగాణ ధార్మిక, హిందూ మత సంస్థలు, దేవాదాయ చట్టం 1987లోని సెక్షన్ 151లోని నిర్దిష్ట క్లాజులను సవరించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఇదిలావుంటే, ఉమ్మడి రాష్ట్రంలో రోశయ్య సీఎంగా ఉన్నప్పుడు, ఆదికేశవులు నాయుడు టీటీడీ ఛైర్పర్సన్ పదవికి రాజీనామా చేసి, ఆలయ బోర్డును నియమించకుండా నిర్దేశి అథారిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. దీని ఆధారంగా దేవాదాయ శాఖ చట్టంలో సవరణ చేయాలని న్యాయశాఖ సూచించింది. మరోవైపు ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకు న్యాయశాఖ కూడా క్లియరెన్స్ ను కూడా ఇచ్చింది. .మరోవైపు యాదగిరిగుట్ట ఆలయ పాలక మండలి ఏర్పాటుతో వచ్చే చట్టపరమైన సమస్యలను నివారించడానికి మార్పులకు అంగీకరించేలా అనువంశిక ధర్మకర్త కుటుంబ సభ్యులను ఒప్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. వంశపారంపర్య ధర్మకర్త కుటుంబం నుంచి ఎవరూ కూడా న్యాయస్థానం మెట్లు ఎక్కకుండా ఉండేలా చూడాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎండోమెంట్ చట్టం ప్రకారం పాలకమండలిలో సుమారు 11 మంది సభ్యులను అనుమతించగా, ఖఆలో 18 మంది సభ్యులు ఉన్నారు. ఈ సభ్యుల సంఖ్యను 40 మందికి పెంచాలని ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రయత్నించినప్పుడు న్యాయపరమైన అడ్డంకులు ఎదురైన విషయాన్ని న్యాయశాఖ పరిశీలించింది. యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు చట్టానికి న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు న్యాయశాఖ ఇప్ న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు న్యాయశాఖ ఇప్పటికే పూర్తిస్థాయిలో అధ్యయనం చేసింది. యాదగిరిగుట్ట పాలకమండలి ఏర్పాటుకు న్యాయశాఖ ఇప్పటికే క్లియరెన్స్ ఇవ్వడంతో అప్రూవల్ కోసం సిఎం రేవంత్ కు పంపేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. యాదగిరిగుట్ట బోర్డు చట్టానికి సీఎం ఆమోదం తెలిపిన తరువాత కేబినెట్ లో ఆమోదం పొందనుంది. యాదగిరిగుట్ట బోర్డు సవరణ చట్టాన్ని వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది.

## డివైడర్‌ను బైక్ ఢీకొని ఇద్దరు యువకులు మృతి

**హుజూర్ నగర్ :** హుజూర్ నగర్ రూరల్. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం గోపాలపురం గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. మృతుల బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామానికి చెందిన నెంబరబోయిన దుర్గాప్రసాద్ (26) శీలం ఉపేందర్ (24) లు హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి సమీప బంధువులను పరామర్శిం చడానికి వచ్చారు. తిరిగి వెళుతుండగా గోపాలపురం గ్రామం మసీదు సమీపంలో మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ ని వారి పల్సర్ బైక్ తో బలంగా ఢీకొట్టారు. ఈ ఘటనలో వారిద్దరి తలలకి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు 108 కి సమాచారం అందించి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వారికి చికిత్స అందిస్తుండగా మృతి చెందారు. గ్రామానికి చెందిన యువకులు మృతి చెందటడంతో కీతవారిగూడెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు శవపరీక్షనిమిత్తం మృత దేహాలను ఏరియాఆసుపత్రి కి తరలించారు.

## రేవంత్ ఒంటెద్దు పోకడలా?

-మొదటిపేజీ తరువాయి

మంత్రులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినప్పటికీ అంత సీన్ లేదని, బీఆర్ఎస్ నేతల అవినీతి బండారాన్ని బయటపట్టేందుకు ఇటువంటి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని రేవంత్ రెడ్డి నచ్చ చెప్పారని తెలిసింది. కేటీఆర్ గత పదేళ్లుగా తెలంగాణ ప్రజల సొమ్మును ఎలా దోచుకుతిన్నదీ ప్రజలకు తెలయజేయవచ్చన్న కారణంతోనే కేటీఆర్ పై కేసు నమోదు చేశారన్నది కాంగ్రెస్ నేతల నుంచి వినిపిస్తున్నఒపీనియన్. సానుభూతి రాదని, కల్వకుంట్ల కుటుంబంపై జనంలో వ్యతిరేకత పెరుగుతుందని కూడా కాంగ్రెస్ నేతలు నమ్ముతున్నారు. సరే.. కాళేశ్వరం ప్రాజెక్టు విషయం అంటే ఎన్నికలకు ముందు నుంచి ఆరోపణలు చేస్తుందే కాబట్టి, దానిపై జస్టిస్ చేత విచారణ చేయించాలని నిర్ణయించడం వరకూ సబబే. ఎందుకంటే తాము చేసిన ఆరోపణల విషయంలో నిజానిజాలు నిగ్గు తేల్చుడానికి కమిషన్ ను ఏర్పాటు చేయడం వరకూ ఒకే. కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం చర్యలు తీసుకున్నా పెద్దగా రాజకీయ ఇబ్బందులుండవు. ఎందుకంటే సుదీర్ఘమైన విచారణ జరిపిన తర్వాత జస్టిస్ పినాకీ ఘోష్ సుదీర్ఘంగా విచరాన జరుపుతున్నారు. అందరినీ పిలిచి వారి అభిప్రాయాలతో పాటు సందేహాలను కూడా తెలుసుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ రాజకీయ ప్రేరేపితం కాదని ప్రజలు నమ్మే వీలుంది. కానీ ఏసీబీ కేసు విషయంలో మాత్రం కొంత ప్రజల్లో అనుమానాలు కలిగే ఆస్కారం ఉంది. మరోవైపు తెలంగాణలో ఎన్టీఆర్ వంద అడుగల విగ్రహానికి స్థలం ఇస్తామని రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ కూడా ఒకింత పార్టీకి ఇబ్బందిగా మారే అవకాశముందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఎందుకంటే బీఆర్ఎస్ కు తెలంగాణ సెంటిమెంట్ ను రాజేయడానికి ఇది ఉపయోగపడుతుందని కొందరు విశ్లేషిస్తున్నారు. ఇప్పటికే దీనిపై రాజకీయ రగడ ప్రారంభమయింది. తెలంగాణ జర్నలిస్టులు కొందరు దీనిపై అభ్యంతరం తెలుపుతున్నారు. ఈ విషయంలోనూ అందరి అభిప్రాయాలను తీసుకుని దీనిపై నిర్ణయం తీసుకుంటారని చెబుతున్నారు. ఎన్టీఆర్ ను ఆంధ్రవాదిగా చూడరని, తెలుగు జాతికి కేరాఫ్ గా చూస్తారని రేవంత్ మంత్రులను, నేతలను ఒప్పించి భూమిని కేటాయిస్తే అది ఎంత వరకూ పార్టీకి లాభదాయకం? నష్టం? అన్న చర్చ జరుగుతుంది.

## తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారు



-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వంతో మంతనాలు జరుపుతున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడగా సీఎం సానుకూలంగా స్పందించారని అన్నారు. టీటీడీ తెలంగాణ భక్తుల మీద ప్రత్యేక దృష్టి సారించి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం మొదలు నేటి వరకు తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలంగాణ మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆమె నేడు శ్రీశైలం భ్రమరాంబసహిత మల్లికార్జునస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ... తిరుమలలో తెలంగాణ భక్తుల పట్ల నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చే సిఫార్సు లేఖలను టీటీడీ స్వీకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ భక్తుల గురించి ఏపీ ప్రభుత్వంతో మంతనాలు జరుపుతున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబుతో మాట్లాడగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. తెలంగాణ భక్తులకు టీటీడీ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అప్పుడు దురదృష్టం వల్ల తెలంగాణ శ్రీశైలాన్ని కోల్పోయిందన్నారు. తెలంగాణ నుంచి టీటీడీకి అధిక రాబడి వస్తున్నట్లు చెప్పారు. టీటీడీ తెలంగాణలో ధర్మప్రచారానికి నిధులు కేటాయించాలని కోరారు. తెలంగాణలో దేవాలయాలు, కల్యాణ మండపాల నిర్మాణానికి టీటీడీ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎంజీఎం ఆసుపత్రిలో ప్రైవేటు ల్యాబ్ దందా

**వరంగల్ :** ఉమ్మడి వరంగల్ తో పాటు చుట్టుపక్కల జిల్లాల నిరుపేదలకు పెద్ద దిక్కుగా ఉన్న వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ప్రైవేటు లేబరటరీల దందా జోరుగా నడుస్తోంది. ఎంజీఎం ఆసుపత్రిలోని ల్యాబ్ సిబ్బంది తో పాటు కొంతమంది పెద్ద డాక్టర్ల సహకారంతో ప్రైవేటు ల్యాబ్ ల నిర్వాహకులు నేరుగా హాస్పిటల్ లోపలున్న వార్డుల్లోకి ఎంటర్ అవుతున్నారు. ఎంజీఎంలో ల్యాబ్ సౌకర్యాలు సరిగా ఉండవని, రిపోర్టులు సరిగా ఇచ్చే పరిస్థితి కూడా ఉందని పేషెంట్లను మాయ మాటలతో బోల్తా కొట్టిస్తున్నారు. అనంతరం వారి నుంచి బ్లడ్ శాంపిల్స్ తీసుకుని, టెస్టులకు తరలిస్తున్నారు. ఎంజీఎంలో ఉచితంగా చేసే టెస్టులకు కూడా రూ.వెయ్యికి పైగా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఇదంతా ఎంజీఎం డాక్టర్ల కనుసన్నల్లోనే జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొన్నేళ్లుగా ఎంజీఎం ఆసుపత్రిలో ప్రైవేటు ల్యాబ్ ల దందా సాగుతుండగా, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, ప్రైవేటు సిబ్బందికే వత్తాసు పలుకుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయిఎంజీఎం ఆసుపత్రిలో అన్ని రకాల టెస్టులు చేసేందుకు ల్యాబ్ సౌకర్యం అందుబాటులో ఉంది. కానీ ఆయా ల్యాబ్ ల్లో అప్పుడప్పుడు కెమికల్స్ కొరత ఏర్పడి వివిధ టెస్టులకు అంతరాయం ఏర్పడుతోంది. అంతేగాకుండా ఎంజీఎంకు వచ్చే రోగుల తాకిడి దృష్ట్యా అప్పటికప్పుడు రిపోర్టులు అందించడంలో కూడా కొంత ఆలస్యం జరుగుతుంటుంది. దీనిని ఆసరాగా చేసుకుని కొంతమంది ప్రైవేటు ల్యాబుల నిర్వాహకులు ఎంజీఎంలోకి ఎంటరై దందా మొదలు పెడుతున్నారు. ఎంజీఎం హాస్పిటల్ ముందున్న ల్యాబ్ లకు సంబంధించిన సిబ్బంది అన్ని వార్డుల్లో కలియ తిరిగి, ఎవరికైనా టెస్టులు అవసరమేమో కనుక్కుంటున్నారు. అనంతరం వారిని నెమ్మదిగా మాటల్లో పెట్టి ప్రైవేటు ల్యాబుల్లో టెస్టులు చేయించి, వెంటనే రిపోర్టులు కూడా తెచ్చి ఇస్తామంటూ నమ్మబలుకుతున్నారు. దీంతో చేసేదేమీ లేక హాస్పిటల్ లో అడ్మిట్ అయిన రోగులు వారికి శాంపిల్స్ ఇచ్చేందుకు ఒప్పుకుంటున్నారు. డాక్టర్లు రాసిన ఏ చిన్న టెస్టు చేసేందుకైనా ప్రైవేటు ల్యాబుల సిబ్బంది రూ.వెయ్యికి పైగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో అంతకుమించి కూడా వసూలు చేస్తారని, అక్కడి డాక్టర్లకు నెలవారీగా మామూళ్లు ఇచ్చి ప్రైవేటు ల్యాబ్ ల నిర్వాహకులు ఈ దందా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎంజీఎం ఆస్పత్రిలో ల్యాబ్ సౌకర్యాలు సరిగా ఉండవని, రిపోర్టు సరిగా రాదని ప్రైవేట్ లో చేయించుకోమని పేషెంట్లకు కొంతమంది వైద్యులే ఉచిత సలహాలు ఇస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీంతోనే పేషెంట్లు ప్రైవేటు ల్యాబ్ ల సిబ్బందికి శాంపిల్స్ ఇస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి గతం నుంచే ఎంజీఎం ఆసుపత్రిలో ప్రైవేటు ల్యాబ్ ల దందా ఇష్టారీతిన సాగుతోంది. ఈ విషయంపై ఎవరైనా ఫిర్యాదులు చేస్తే తప్ప ఎంజీఎం ఉన్నతాధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఉచిత వైద్యం కోసం ఎంజీఎం కు వస్తున్న నిరుపేదలకు ప్రైవేటు ల్యాబ్ల వ్యవహారంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతుండగా.. ఇకనైనా ఆసుపత్రి ఉన్నతాధికారులు స్పందించి ప్రైవేటు ల్యాబుల దందాకు అడ్డుకట్ట వేయాలని రోగులు, వారి బంధువులు డిమాండ్ చేస్తున్నారు. ఎంజీఎంలో ల్యాబ్ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు ఎప్పటికప్పుడు రిపోర్టులు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మరి ఎంజీఎం ఉన్నతాధికారులు ఆ దిశగా చర్యలు తీసుకుంటారో.. లేదా ఎప్పటిలాగే ప్రైవేటు ల్యాబ్ నిర్వాహకులకే వత్తాసు పలుకుతారో చూడాలి.

# సంపాదకీయం

## పిసాతోనే గిరిజన సాధికారత

ఐదవ షెడ్యూల్ ప్రాంతం పరిధిలోని భూములు, సహజ వనరులు, అటవీ సంపదతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక, అక్రమ మైనింగ్, భూగర్భగనులు, సంఘాలు, వ్యాపారాలు, ఇతరత్రా అభివృద్ధి కార్యాక్రమాలన్నీ పిసా చట్టం ప్రకారం పూర్తి ఆదివాసీలతో నిండిఉన్న గ్రామసభ ఆమోదం తప్పనిసరిగా ఉండాలి అదే చట్టబద్ధత. షెడ్యూల్ ప్రాంతాలలో నివసించే ప్రజలు గ్రామసభల ద్వారా స్వయం పాలనకు భారత ప్రభుత్వం రూపొందించిన షెడ్యూల్ ప్రాంతాలకు పంచాయతీ విస్తరణ (పెసా) చట్టం 1996 డిసెంబరు 24వ తేదీన అమలులోకి వచ్చింది. ఐదవ షెడ్యూల్ ప్రాంతాలలో నివసించే ప్రజలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి, పార్లమెంటు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 ఎం(4) (బి) ప్రకారం 'పంచాయతీల నిబంధనల (షెడ్యూల్ ప్రాంతాలకు పొడిగింపు) చట్టాన్ని 1996లో రూపొందించింది. పిసా రాజ్యాంగంలోని %×శ% భాగాన్ని పంచాయితీలకు సంబంధించి, ఐదవ షెడ్యూల్ ప్రాంతాలకు, కొన్ని మార్పులు, మినహాయింపులతో విస్తరించడం. ఐదవ షెడ్యూల్ ప్రాంతాలను కలిగి ఉన్న రాష్ట్రాలు ఈ ప్రాంతాల కోసం పంచాయతీ చట్టాలను రూపొందించడానికి అధికారం కలిగి ఉన్నాయి. పంచాయతీల నిబంధనలు (షెడ్యూల్ ప్రాంతాలకు పొడిగింపు), చట్టం 1996 (పిసా), ఐదవ షెడ్యూల్‌లోని పంచాయితీలకు సంబంధించిన రాజ్యాంగంలోని %×శ% భాగం యొక్క నిబంధనల పొడిగింపుకు సంబంధించిన అన్ని చట్టాలను రూపొందించడానికి రాష్ట్ర శాసనసభలకు అధికారం ఇవ్వబడింది. ప్రాంతాలు, చట్టంలోని సెక్షన్ 4లో అందించబడిన మినహాయింపులు, సవరణలకు లోబడి ఉంటాయి. పిసా అనేది పంచాయితీలకు సంబంధించిన రాజ్యాంగంలోని %×శ%లోని పార్ట్‌లోని నిబంధనలను షెడ్యూల్ ప్రాంతాలకు పొడిగించడానికి కల్పించే చట్టం. ఈ చట్టంలోని సెక్షన్ 2 ప్రకారం షెడ్యూల్ ప్రాంతాలు అంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 244లోని క్లాజ్ (1)లో సూచించిన షెడ్యూల్ ప్రాంతాలు. ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణలు తమ రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టాల ప్రకారం తమ రాష్ట్ర పిసా నిబంధనలను రూపొందించి నోటిఫై చేశాయి. పిసా చట్టం, అటవీ ప్రాంతాల్లోని అన్ని సహజ వనరులకు సంబంధించి నియమాలు, నిబంధనలపై నిర్ణయం తీసుకునేందుకు గ్రామసభలకు అధికారం ఇస్తుంది. పిసా చట్టం గిరిజన ప్రజలు నివసించే అటవీ ప్రాంతాల నుండి సహజ వనరుల ప్రయోజనాలను పొందేందుకు మరిన్ని రాజ్యాంగ హక్కులను ఇస్తుంది. 1996 పిసా చట్టం సెక్షన్ 4(ఎ)(బి)(డి)(ఇ)(ఎం-1) చట్టం ప్రకారం ఏజెన్సీ గ్రామాల్లో ఆదివాసీల ఆచారాలు, సంస్కృతి, సాంప్రదాయాలు, సామాజిక న్యాయం మతపరమైన పద్ధతులు, సామాజిక వనరుల నిర్వహణ, పరిరక్షణ, సాంప్రదాయ పద్ధతుల్లో వివాదాలు పరిష్కరించుకోవడానికి, అధికారాలను అమలు చేసుకోవడంతో పాటు లబ్ధిదారులను ఎంపిక చేసే అధికారం, రద్దు చేయడంలో అంతిమ అధికారాలు పిసా చట్టం ప్రకారం గ్రామసభకు మాత్రమే ఉంటుంది. పిసా గ్రామసభ ఆమోదం, తీర్మానం అత్యంత కీలకమైనది. రాజ్యాంగంలోని 9వ భాగంలో పంచాయతీలకు సంబంధించి పొందుపరిచిన అంశాలను షెడ్యూల్ ప్రాంతాలకు వారి అవసరాలకి అనుగుణంగా వర్తింపచేయడం, షెడ్యూల్డ్ తెగల జనాభా కూటమికి స్వయం పాలన అవకాశాలు కల్పించడం, భాగస్వామ్య ప్రజాస్వామిక విధానం ద్వారా గ్రామ పరిపాలనను కొనసాగేలా చూడడం, గ్రామసభను అన్ని కార్యక్రమాలకు కేంద్రంగా చేయడం, షెడ్యూల్డ్ తెగల వారి సాంప్రదాయ ఆచారాలకు అనుగుణంగా ఉండే పాలనా కార్యచట్టాన్ని రూపొందించడం, షెడ్యూల్డ్ తెగల సమాజం సాంప్రదాయాలను, ఆచారాలను పరిరక్షించడం, వివిధ స్థాయిలలోని పంచాయతీరాజ్ వ్యవస్థలకు షెడ్యూల్డ్ తెగల అవసరాలకు అనుకూలమైన విధంగా వ్యవహరించటానికి అధికారాలను కల్పించడం, షెడ్యూల్ ప్రాంతాలలోని పంచాయతీరాజ్ కోసం రూపొందించే రాష్ట్ర శాసనాలు, సాంప్రదాయిక చట్టాలు, సామాజిక, మతపరమైన అలవాట్లు సాంప్రదాయక నిర్వహణ, సామాజిక వనరులు మొదలైన వాటికి అనుగుణంగా ఉండాలి. ప్రతి గ్రామసభ ప్రజల గ్రామ సాంప్రదాయాలను, ఆచారాలను, సాంస్కృతిక గుర్తింపును సమాజ వనరులను పరిరక్షించుకునే సామర్థ్యాన్ని కలిగి ఉండాలి. గ్రామ పంచాయతీలో సామాజిక ఆర్థిక ప్రణాళికలు, పథకాలు వాటి రూపకల్పన, అమలుకు సంబంధించిన విషయాలలో సమ్మతిని తెలియజేయాలి.గ్రామస్థాయిలో ప్రతి పంచాయతీ ప్రణాళికలు, పథకాలు, నిధుల వినియోగం కోసం గ్రామసభ సమ్మతిని పొందాలి. షెడ్యూల్ ప్రాంతాలలో భూమి ఆక్రమణను నిరోధించాలి. షెడ్యూల్ ప్రాంతాలలో అభివృద్ధి పథకాల కోసం భూమిని స్వాధీనం చేసుకునే ముందు సంబంధిత పంచాయతీని సంప్రదించాలి. సర్వోన్నత న్యాయస్థానం చాలా తీర్పులలో దీనిని వెల్లడించింది. షెడ్యూల్ ప్రాంతాలలోని చిన్ననీటి వనరుల బాధ్యత పంచాయతీరాజ్ వ్యవస్థలకు అప్పగించాలి. షెడ్యూల్ ప్రాంతాలలోని గనులను, ఖనిజ వనరులను అద్దెకు ఇచ్చే ముందు తగిన స్థాయి పంచాయతీ లేదా గ్రామ సభ సిఫారసులు తప్పనిసరి. అల్ప ప్రాధాన్యత కల్గిన గనులు లేదా ఖనిజాల తవ్వకానికి రాయితీలను వేలం ద్వారా మంజూరు చేయుటకు ముందస్తుగా గ్రామసభ సిఫారసులు తప్పనిసరిగా ఉండాలి. పాలక పక్షాలు పిసా చట్టం పకడ్బందీగా అమలు చేయడం ద్వారా గిరిజన వర్గాల సాధికారత మూలం అవుతుంది. ఇది ఆదివాసీ ప్రజల ముఖ్యమైన, కీలకమైన చట్టంగా భావించి దీనిని రాజ్యాంగంగా భావిస్తూ షెడ్యూల్ ప్రాంత పరిధిలోని పని చేస్తున్న ఉద్యోగులు, ప్రజలు పిసా చట్టానికి అనుగుణంగా ప్రవర్తించాలి. అప్పుడే ఈ చట్టం ఆశయం నెరవేరుతుంది, అప్పుడే ఆదివాసీ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది.

# జగమెరిగిన మిమిక్రీ కళాకారుడు



భారత్‌లో మిమిక్రీ కళకు ఆయన ఆద్యుడు, ఎంతో మంది ప్రముఖుల వందలాదిగా గొంతులను సునాయాసంగా, యథాతథంగా అనుకరించేవాడు. భారత్‌లో అనుకరించి నవ్వించే కళగా మాత్రమే ఉన్న మిమిక్రీని ఐరాస ప్రధాన కార్యాలయంలో ప్రదర్శించే స్థాయికి తీసుకెళ్లిన గొప్ప కళాకారుడు. రాష్ట్రపతులు, ప్రధానుల నుండి సామాన్యుల వరకూ దేశంలో ఆయన అపూర్వ, అపురూప కళను అభినందించని వారుండరంటే అతిశయోక్తి కాదు. ఇప్పుడు గుర్తు పట్టారనుకుంటా. ఆయనే వందలాది గొంతుకల వేణు మాధవుడు. ధ్వన్యనుకరణ సామ్రాట్ అనే బిరుదును పొందిన తెలంగాణ గర్వించ దగ్గ ప్రపంచ ప్రఖ్యాత మిమిక్రీ కళాకారుడు నేరెళ్ళ వేణుమాధవ్ ( డిసెంబరు 28, 1932 – జూన్ 19, 2018 ) చిన్నప్పుడు ఉర్దూ మాధ్యమంలో చదువుకున్నాడు. అయినా ఆయన అమెరికా, బ్రిటన్ ఇంగ్లిష్ ఉచ్ఛారణలతో కూడా గొప్ప ప్రదర్శనలు ఇచ్చారు. ఆయన సొంతంగా ఈ కళను సాధన చేశారు. స్వీయ పరిశీలన, స్వయం అధ్యయనంతో తనను తాను మెరుగు పరచుకుంటూ అత్యున్నత స్థాయిని అందుకున్న ప్రతిభాశాలి. లక్ష్మీనరసింహం రాసిన ప్రహసనాల్లో నటించి తన ప్రతిభను చాటుకున్నా అప్పటి ప్రముఖ నటులు చిత్తూరు నాగయ్య, వేమూరు గగ్గయ్య, మాధవపెద్ది వెంకట్రామయ్య తదితరుల సినిమాల ప్రభావంతో మిమిక్రీ కళపై మొగ్గు చూపాడు. 1947 నుంచి ఈయన మిమిక్రీ ప్రదర్శనలు ఇవ్వడం ప్రారంభించాడు. తెలుగులోనే కాక ఇతర భాషల్లో కూడా ప్రదర్శనలు ఇచ్చాడు. ఐక్యరాజ్య సమితిలో కూడా ప్రదర్శన ఇచ్చాడు. 1953 లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించాడు. కేంద్రప్రభుత్వం ఈయనకు పద్మశ్రీ పురస్కారాన్నిచ్చి గౌరవించింది. విశ్వనాథ సత్యనారాయణ, సినారె మొదలైన ప్రముఖులు తమ రచనలను ఈయనకు అంకితమిచ్చారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి కళా ప్రపూర్ణ, జె. ఎన్. టి. యు, కాకతీయ విశ్వవిద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్నాడు. తిరుపతిలో ఈయనకు గజారోహణం, పౌరసన్మానం జరిగాయి. ఆయన స్వయంగా నేరెళ్ళ వేణుమాధవ్ సాంస్కృతిక సంస్థను స్థాపించి ప్రతి యేటా ఒక కళాకారుడిని సన్మానించాడు. హనుమకొండలో ఆయన పేరు మీదుగా డా. నేరెళ్ళ వేణుమాధవ్ కళాప్రాంగణం నిర్మించారు. నేరెళ్ళ వేణుమాధవ్ వరంగల్ పట్టణంలోని మట్టెవాడలో శ్రీహరి, శ్రీలక్ష్మి దంపతులకు 1932 డిసెంబరు 28న జన్మించారు. పండితుడైన తండ్రి, వరంగల్ పట్టణానికి వచ్చే ప్రముఖులందరికీ తన ఇంట్లోనే ఆతిథ్యం ఇస్తుండగా, అలా వచ్చిన వారిలో చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి, వావిలికొలను సుబ్బారావు, వడ్డాది సుబ్బారాయుడు, రాయప్రోలు సుబ్బారావు, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, కాశీ కృష్ణాచార్యులు, యర్రమిల్లి జగ్గన్న శాస్త్రి వంటి గొప్పవారి సాహితీ గోష్ఠుల ప్రభావం వేణుమాధవ్ మీద పడింది. సినిమాలంటే ఎంతో ఇష్టం. చిత్తూరు నాగయ్య నటించిన గృహలక్ష్మి, వందేమాతరం, దేవత, స్వర్గసీమ, పోతన, వేమన సినిమాలు చూసి, నాగయ్య కూడా ధ్వన్యనుకరణ చేయగలవారు కావడంతో ఆయన పై అభిమానంతో కేవలం స్వయం పరిశీలనతోనే ఆ రంగంలో ప్రవేశించాడు. అలాగే వేమూరి గగ్గయ్య, మాధవపెద్ది వెంకట్రామయ్య నటించిన సినిమాలు చూసి, ఇంటికి రాగానే ఆ సినిమాల్లోని పాటలను, పద్యాలను యథాతథంగా అనుకరించి చూపేవాడు. అలా మొదలయ్యింది అయన మిమిక్రీ ప్రస్థానం. 1950 లో మెట్రిక్యులేషన్, 1952 లో వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీలో చేరారు. నాటి ప్రిన్సిపాల్ బారు వెంకట రామనర్సు, ఇతర లెక్చరర్లు వారించినా వినకుండా, గుడ్ కాండక్టు కింద వేణుమాధవ్ కు ఆ రోజుల్లో అరవై రూపాయల స్కాలర్ షిప్ ( బర్సరీ ) మంజూరు చేశారు. ఆ డబ్బుతో పలు ఇంగ్లీషు సినిమాల్ని చూసి వాటిల్లోని ఆర్టిస్టుల గొంతులు, ముఖ్యమైన సన్నివేశాలు బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ నోట్స్ తో సహా వినిపిస్తే, రామనర్సు పరమానంద భరితులై "యూ విల్ బికం ఎ గ్రేట్ ఆర్టిస్ట్ ఇన్ ద వరల్డ్" అని, అయితే నీవు నా రెండవ కుమారుడవు అని మనసారా ఆశీర్వదించారు. ఆ దీవెనలే వీరిని 'విశ్వ విఖ్యాత ధ్వన్యనుకరణ సామ్రాట్' గా ఎదిగేలా చేసాయి. 1953 లో ప్రభుత్వ పాఠశాల (జి సి ఎస్ స్కూలు హనుమకొండ) లో ఉపాధ్యాయుడుగా ప్రవేశించి, ధర్మ సాగరం, హనుమకొండలోని ప్రాక్టీసింగ్ స్కూలు, మట్వాడ ఉన్నత పాఠశాల, జనగామ, శంభునిపేట పాఠశాలల్లో పనిచేశారు. అనంతరకాలంలో ప్రైవేటుగా బీ.ఏ. బీ. కాం పాసయ్యారు. తొలి ప్రదర్శన 1947 లో ఇచ్చారు. మలి ప్రదర్శన 1953 లో రాజమండ్రిలో జరిగిన థియేటర్స్ ఫెడరేషన్ కాన్ఫరెన్స్ లో బలరాజ సహానీ గారి అధ్యక్షతన, గరికపాటి రాజారావు, దాడి గోవిందరాజులు, స్థానం నరసింహారావు, చాగంటి సన్యాసిరాజు గారల సమక్షంలో ఇచ్చారు. ఆయన ప్రదర్శనలు చూసిన పలువురు రాజకీయ ప్రముఖుల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్, ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు లాంటి ఎంతోమంది ఉన్నారు. ధ్వన్యనుకరణ సామ్రాట్, మిమిక్రీ సామ్రాట్, చుపే రుస్తుం ధ్వన్యనుకరణ చక్రవర్తి, కళాసరస్వతి, స్వర్ కే రాజా, ధ్వన్యనుకరణ ప్రవీణ, ధ్వన్యనుకరణ కళానిధి, మిమిక్రీ రత్న, విశ్వవిఖ్యాత ధ్వన్యనుకరణ సార్వభౌమ, మున్నగు బిరుదులు వరించాయి. 1977 ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి కళా ప్రపూర్ణ బిరుదు, 1982 రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డు, 1987 జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ విశ్వ విద్యాలయం, 1992 కాకతీయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేటు...1997 కనకాభిషేకం, 1998 ఎన్టీఆర్ ఆత్మ గౌరవ పురస్కారం, 2001 పద్మశ్రీ, 2005 తెలుగు విశ్వవిద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారాలు – 2018లో భాగంగా జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పురస్కారం అందజేయ బడింది. తిరుపతి పట్టణంలో గజారోహణం, పౌరసన్మానం జరిగాయి. పద్మశ్రీ నేరెళ్ల వేణుమాధవ్ 2018, జూన్ 19వ తేదీ తమ 85వ యేట కన్నుమూశారు. హనుమకొండ పట్టణంలో నిర్మింపబడ్డ 'డా.నేరెళ్ళ వేణుమాధవ్ గారి కళాప్రాంగణం ' సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు చక్కని వేదికగా ఉపయోగ పడుతున్నది. నేరెళ్ళ వేణుమాధవ్ కల్చరల్ ట్రస్ట్' ను స్థాపించి ప్రతియేటా తన పుట్టినరోజైన డిసెంబర్ 28న ప్రముఖ కళాకారులను పదివేల రూపాయల పురస్కారంతో సత్కరిస్తున్నారు. 2017లో నేరెళ్ల వేణుమాధవ్ పేరుతో పోస్టల్ శాఖ ప్రత్యేక కవర్‌ను విడుదల చేసింది. ఆయన పుట్టినరోజైన డిసెంబర్ 28వ తేదీని తెలుగు రాష్ట్రాల్లో 'మిమిక్రీ డే'గా జరుపు కుంటారు.


# టమాటాతో కడగండ్లే



సంపన్నుల నుండి సామాన్యుల వరకు దాదాపు ప్రతి రోజు వినియోగించే కూరగాయలలో టమాటా ఒకటి. సొలనేసి కుటుంబానికి చెందిన ఈ విదేశీ కాయగూర ప్రపంచంలో మొదట ఎక్కడ పెరిగిందో సరిగ్గా తెలియనప్పటికీ అమెరికాలోని పెరువియా, మెక్సికో ప్రాంతాల నుండి విస్తరించిందంటారు. 1850లలో భారతదేశంలో ప్రవేశించినట్లుగా భావించే టమాటాకి 'సీమ వంగ', 'రామ ములగ' అనే తెలుగు పేర్లున్నప్పటికీ చాలా మంది తెలుగు వారికి ఈ విషయం తెలియదు. టమాటా సాగులో భారతదేశం ప్రపంచంలోనే రెండవ స్థానంలో ఉంది. మన దేశంలో బంగాళాదుంపలు, ఉల్లిపాయలు తరువాత టమాటాలు అతి ముఖ్యమైన పంట. గుజరాత్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, తమిళనాడు, ఒడిషా, పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలలో టమాటా సాగు చేస్తున్నారు. భారత దేశంలో గత సంవత్సరం టమాటా ఉత్పత్తి మొత్తం 204.25 లక్షల టన్నులు కాగా, 2,744.32 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో ఆంధ్రప్రదేశ్ భారతదేశంలోనే అతిపెద్ద టమాటా- ఉత్పత్తిదారుగా అవతరించింది. నిన్నమొన్నటి వరకూ చుక్కల్ని తాకిన టమాటా ధర ఒక్కసారిగా పడిపోయింది. సెప్టెంబర్, అక్టోబర్‌లో కురిసిన భారీ వర్షాలతో పంటలు దెబ్బతిని ధర అమాంతం పెరిగితే ఇప్పుడు కొనేవాళ్లు లేక పారబోయాల్సి వస్తోంది.డిమాండ్, సరఫరాలో అంతరం, వర్షపాతం, ఉత్పత్తి కాలానుగుణత, చీడపీడల వల్ల దిగుబడి తక్కువగా ఉండటం, రాబడి తక్కువగా ఉండటం వల్ల రైతులు టమాటా సాగుకు విముఖంగా ఉండడం లాంటి కారణాల వలన ధరలలో హెచ్చుతగ్గులు సంభవిస్తుంటాయి. దీనితో పాటు దేశవ్యాప్తంగా విస్తరించిన టమాటా సాగు జూన్ నుండి ఆగస్టు, అక్టోబర్ నుండి నవంబర్ లాంటి నెలల్లో మందకొడిగా ఉండడం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతుంది. తెలుగు రాష్ట్రాలలో మొన్నటి వరకు రూ. 70 నుండి రూ. 100 చేరువైన కిలో టమాటాను ఇప్పుడు వ్యవసాయ మార్కెట్లలో కనీసం రూపాయి ధరకి కూడా కొనడం లేదు. మూడు నెలల క్రితం అకాల వర్షాలతో పంటలు నష్టపోవడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ప్రధానంగా కర్నూలు, మదనపల్లి మార్కెట్ల నుంచి పెద్ద ఎత్తున సరఫరా అయ్యే టమాటాలో అంతరాయం ఏర్పడి ధరలు అమాంతం పెరిగాయి. అయితే సాధారణ పరిస్థితి నెలకొని డిసెంబర్‌లో కొత్త పంట చేతికి వచ్చే సరికి ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. టమాటా, ఉల్లిపాయలు, బంగాళాదుంపల పంటలకు ప్రత్యేకమైన పంటకాలం ఉండటంతో ఇవి పంటల లభ్యత ఆధారంగా ధరల హెచ్చుతగ్గులను సృష్టిస్తాయి. ఈ పంటల సాగు ఎక్కువభాగం కొన్ని రాష్ట్రాల్లోనే కేంద్రీకృతమై ఉన్నందున ఈ ప్రాంతాల్లో ఆయా కాలంలో వచ్చే దిగుబడి, మార్కెట్ అంశాలు లేదా వాతావరణంలో సంభవించే మార్పులు దేశవ్యాప్తంగా ధరలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. అనిశ్చిత రుతుపవనాలు, తెగుళ్లు లేదా వ్యాధుల వలన పంట దిగుబడి తగ్గడంతో అది ఉత్పత్తి చక్రం అనిశ్చితికి దారితీసి గణనీయంగా ధర అస్థిరతకు కారణమవుతుంది.ప్రత్యేకంగా టమాటా పాడైపోయే స్వభావం, పరిమిత నిల్వ సామర్థ్యాలు, మౌలిక సదుపాయాల లేమి కూడా ధరల హెచ్చుతగ్గులను తీవ్రతరం చేస్తాయి. వీటన్నిటికి తోడు డిమాండ్ -సరఫరాలో అంతరం కూడా ధరల హెచ్చుతగ్గులపై ప్రభావం చూపుతాయి.

టమాటా ధరలలో అధిక అస్థిరత రైతులకు ఆదాయంలో అనిశ్చితికి దారితీస్తుంది. పంట చేతికి వచ్చిన సందర్భాలలో కూడా ఆ తర్వాత ధరలు భారీగా పతనమైతే మంచి దిగుబడి వచ్చినా రైతులు నష్టపోయే అవకాశం ఉంటుంది. దీని పర్యవసానంగా ఇది తరువాతి సీజన్‌లో ఈ పంటలను వేయకుండా రైతులను నిరుత్సాహపరుస్తుంది. ఇక్కడ చక్రీయ ద్విగ్విషయం (సైక్లికల్ ఫినామినా) గురించి వివరంగా చెప్పాలంటే, 2021లో తమ దిగుబడులకు ధర తక్కువ పలకడం వల్ల రైతులు టమాటోలను తక్కువ విస్తీర్ణంలో నాటి సోయా, పత్తి , మొక్కజొన్న వంటి ఇతర పంటల వైపు మళ్లారు. దీని చక్రీయ ప్రభావం సీజన్‌లో ధరల అస్థిరతకు, తరువాతి నెలల్లో సరఫరా కొరత కారణంగా అధిక ధరలకు దారితీసింది. మార్కెట్, వాతావరణ పరిస్థితులకు కూడా రైతులు నష్టపోతుంటారు. ఈ అనిశ్చితి వారిని తీవ్ర మనోవేదనకు గురిచేస్తుంది. ప్రత్యేకించి చిన్న, సన్నకారు రైతులు ఆర్థిక ఒడిదొడుకులను తట్టుకునే పరిమిత సామర్థ్యం కలిగి ఉంటారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండి, టమాటాకు మంచి డిమాండ్ ఉంటుందన్న ఆశాభావంతో రైతులు వారివారి ఆర్థిక స్థోమత మేరకు విస్తారంగావేసి అధిక దిగుబడి సాధించిన సందర్భాలలో కూడా మార్కెట్లో అధిక సరఫరా కారణంగా ధరలు ఒక్కసారిగా పడిపోతాయి. ఈ పరిస్థితులలో రైతులు తమ శ్రమ ఫలించి మంచి దిగుబడి వచ్చినప్పటికీ, మంచి లాభాలు అటుంచి గిట్టుబాటు ధర కూడా దక్కకపోవడంతో హతాశు లవుతారు. ఎంతో శ్రమకోర్చి తమ ఉత్పత్తులను పొలాల నుండి మార్కెట్లకు తరలిస్తే, రవాణా ఛార్జీలు కూడా దక్కకపోతే, నష్టానికి అమ్ముకోలేక ఇతర గత్యంతరం లేక రోడ్లపై పారబోయాల్సిన దుస్థితి తలెత్తుతుంది. టమోటాలు, ఉల్లిపాయలు, బంగాళదుంపల ధరల అస్థిరత నుండి రైతులు, వినియోగదారులకు ఊరట కలిగించడానికి ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ కమిటీలతో పాటు మరిన్ని ప్రైవేట్ మండీల సంఖ్యను పెంచడం, గరిష్ట ఉత్పత్తి సమయాలలో ధరల క్షీణత కారణంగా నష్టాలను నివారించేందుకు దేశవ్యాప్తంగా శీతల గిడ్డంగుల (కోల్ స్టోరేజీ) మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడం, సరఫరాను స్థిరీకరించేందుకు, నష్టాల వల్ల ఉత్పన్నమయ్యే అనిశ్చితి కారణంగా వ్యవసాయదారులను ఆర్థిక నష్టాలనుండి రక్షించే ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని విస్తృతంగా అమలు చేయడం, దళారుల ప్రమేయాన్ని వీలైనంత మేర తగ్గించి ప్రభుత్వ వ్యవస్థలు మధ్యవర్తిగా వ్యవహరించడం లాంటి చర్యల ద్వారా వినియోగదారుల ప్రయోజనాలను కాపాడడమే కాకుండా రైతులకు ఆహారం, ఆర్థిక భద్రత కల్పించడం సాధ్యమవుతుంది. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే కాయగూరను మనందరి కోసం ఎంతో శ్రమకోర్చి సాగు చేసే రైతుల ప్రయోజనార్థం ప్రభుత్వాలు తగు చర్యలు చేపట్టి వారికి బాసటగా నిలవాలి.

# శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం షష్టిమ వార్షికోత్సవం





**పడి పూజా కార్యక్రమంలో**
**ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి**
**కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్**
**గుండారపు శ్రీనివాస్ రెడ్డి**

**ఉప్పల్,డిసెంబర్ 27(సూర్యరేఖ)** కాప్రా డివిజన్ సాయిబాబానగర్ లోని శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం షష్టిమ వార్షికోత్సవం,పడి పూజా కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,లతో కలిసి పాల్గొన్నారు.మహా పడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప. శరణం శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆలయ పరిసరాల్లో మార్మోగింది.ఈ మహాపడిపూజ మహోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం,భజన పాటలు,భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, సీనియర్ నాయకులు మనెమ్మ,సతీష్ రెడ్డి,అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశానికి తీరని లోటు







**15 ఏండ్లు కేవలం ఒక్క రూపాయి మాత్రమే జీతం తీసుకున్న**
**నిరాడంబర ప్రధాని మన్మోహన్ సింగ్..**
**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ**
**ఇన్చార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,డిసెంబర్ 27(సూర్యరేఖ)**భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియచేస్తూ శుక్రవారం ఉదయం ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతాపూర్ రాజీవ్ గాంధీ విగ్రహం ఆవరణలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. యూపీఏ హయాంలో పదేళ్ల పాటు మన్మోహన్ సింగ్ ప్రధానిగా తన సేవలు అందించారాని కొనియాడారు. తాను జీవితాంతం నిరాడంబర జీవితాన్ని గడిపారని, దేశానికి 15 సంవత్సరాలు ప్రధాని,ఆర్థిక శాఖ మంత్రి గా ఉన్న కాలంలో కేవలం ఒక్క రూపాయి మాత్రమే జీతం తీసుకున్నారని వారు గుర్తుచేశారు. ఆర్థిక సంస్కరణలు,రాజకీయ స్థిరత్వం,ప్రతి భారతీయుడి జీవితాన్ని ఉద్ధరించడానికి అంకితభావం,దేశ వారసత్వ మార్గాన్ని చూపారన్నారు.సాంఘిక సంక్షేమంపై దృష్టి సారించి,ప్రపంచ పటంలో భారతదేశ స్థానాన్ని పటిష్టం చేయడంతో ఆర్థిక శ్రేయస్సు కోసం ఆయన మొదట టెక్నోక్రాట్గా ఆ తర్వాత భారత ప్రధానిగా ఆయన పదవీకాలం గుర్తుండిపోతుందని పేర్కొన్నారు.నిశ్శబ్దమైన కానీ సమర్థవంతమైన నాయకత్వానికి పేరుగాంచిన అతను దేశ సంక్షేమం కోసం బలమైన నిబద్ధతతో కఠినమైన నిర్ణయాలు తీసుకున్న సూత్రప్రాయ వ్యక్తి అన్నారు. నాయకుడిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ నిర్ణయాలు భారతీయ సమాజంలోని ప్రతి అంశంపై తీవ్ర ప్రభావాన్ని చూపాయని స్పష్టం చేశారు. రాజకీయ మిత్రులు, ప్రత్యర్థులు, ప్రపంచ నాయకుల నుండి అతను సంపాదించిన విశ్వాసం, గౌరవం అతని లోతైన ప్రభావానికి నిదర్శనమని, రాజనీతిజ్ఞుడు, పండితుడు, నాయకుడు, దూరదృష్టి గలవాడు - భారతదేశం గర్వించదగ్గ గొప్ప నేత మృతి భారతదేశానికి తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది ఆగిరెడ్డి,సుధాకర్ రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ, ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.రఫిక్, మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంఏ జలీల్ పాషా,సుర్వి మురళి గౌడ్,గరిక సుధాకర్ లతోపాటు యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులర్పించారు.

# టీబీ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం కృషి..

**మున్సిపల్ కౌన్సిలర్ దేమే యాదగిరి..**




**రామాయంపేట,డిసెంబర్27(సూర్యరేఖ)** టి.బి.వ్యాధిని సమూలంగా నిర్మూలించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ దేమే యాదగిరి తెలిపారు100 రోజుల కార్యచరణను చేపట్టుటకు రామాయంపేట పట్టణంలోని 6వ వార్డులోని ప్రజలకు శుక్రవారం రోజున టెస్టులు నిర్వహించి,శాంపిల్స్ ను ల్యాబ్ కు పంపించే కార్యక్రమాన్ని వార్డ్ కౌన్సిలర్ దెమే యాదగిరి ప్రారంభించడం జరిగింది.టీబీ వ్యాధి గ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఆయన కోరారు.ప్రభుత్వం ప్రత్యేకించి వైద్యరంగంపై దృష్టి పెట్టినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పాటుపడుతుందని యాదగిరి తెలిపారు.ఈ కార్యక్రమంలో టీబీ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారికి మందులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్,ఎంపీహెచ్ఏ రాజేంద్ర కుమార్,ఆశా వర్కర్లు,ప్రజలు పాల్గొన్నారు.

# రామాయంపేటలో మనుమోహన్ సింగ్ కు ఘనంగా నివాళులు



**రామయంపేట,డిసెంబర్27(సూర్యరేఖ)**రామాయంపేట మండల కేంద్రంలో శుక్రవారం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం తెలియజేశారు. స్థానిక మెదక్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మన్మోహన్ సింగ్ మృతి దేశానికి,కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని వారు అన్నారు.దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి దేశ అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకుడు మన్మోహన్ సింగ్ అని తెలిపారు. మన్మోహన్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు,కాంగ్రెస్ అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్,రమేష్ రెడ్డి,యుగంధర్,నాగులు, అల్లాడి వెంకటి, కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షులు డాకి స్వామి, చింతల స్వామి,కంభంపాటి విప్లవ కుమార్, కౌన్సిలర్లు దేమే యాదగిరి,సుందర్ సింగ్,చిలుక గంగాధర్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే..




**నిజాంపేట,డిసెంబర్27(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతుంది.ఇందిరమ్మ ఇండ్ల కొరకు ఇంటింటికి తిరుగుతూ పథకం కోసం అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియం చేసుకోవాలన్నారు. ఇండ్లు లేని వారు ఇంటికి వచ్చిన అధికారులకు పూర్తి వివరాలు తెలియజేయాలని అధికారులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింలు, కరోబార్ కొండల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు..




**నిజాంపేట,డిసెంబర్27(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శుక్రవారం దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణానికి చింతిస్తూ మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉంటూ పది సంవత్సరాలు ప్రధానమంత్రిగా దేశానికి సేవలందించిన గొప్ప వ్యక్తిని కొనియాడారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రధాని మన్మోహన్ సింగ్ తన వంతు సహాయ సహకారాలు అందించారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతో కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మారుతి,పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్,పంజా మహేందర్, లింగంగౌడ్,మాజీ సర్పంచ్ కొమ్మాట సత్యనారాయణ, వై.వెంకటేశం,మోహన్ రెడ్డి,బాజా రమేష్,సామల మహేష్,శ్రీనివాస్ నాయక్,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,రాజేందర్ గౌడ్,బాగులు, నాగిరెడ్డి, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ డివిజన్ నూతన బూత్ అధ్యక్షుల కమిటీలు ఎన్నిక..

**కమిటీల నియామక పత్రాలను**
**జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్.మల్లారెడ్డికి అందజేసిన ఎలక్షన్ సహ**
**ఇంచార్జ్ వేములకొండ సోమశేఖర్ గౌడ్**




**ఉప్పల్,డిసెంబర్27(సూర్యరేఖ)**భారతీయ జనతా పార్టీ, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు,ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ఎస్ ప్రభాకర్ ఆదేశానుసారం ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ నూతన బూత్ అధ్యక్షుల కమిటీ పత్రాలను మేడ్చల్,మల్కాజ్గిరి జిల్లా అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్.మల్లారెడ్డికి హబ్సిగూడ డివిజన్ ఎలక్షన్ సహ ఇంచార్జ్ వేములకొండ సోమశేఖర్ గౌడ్ బూత్ కమిటీల నియామక పత్రాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ పోతగాని గోపాల్ గౌడ్,ఉప్పల్ ఎలక్షన్ ఇన్చార్జ్ రావుల బాలకృష్ణ గౌడ్,అసెంబ్లీ కన్వీనర్ దేవ సాని బాలచందర్,రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవి నాయక్,రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు బొమ్మ గౌని రఘుపతి గౌడ్,రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు బండారు వెంకట్రావు,నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో మహిళ మృతి..



**కొల్చారం,డిసెంబర్ 27(సూర్యరేఖ)** విద్యుత్ ఘాతానికి గురై మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం ఉదయం కొల్చారం మండలం సంగాయిపేట గిరిజన తండాలో జరిగింది.కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. తండాకు చెందిన గుగులోతు బూలి (28) శుక్రవారం ఉదయం ఇంట్లో నీళ్ల హీటర్ కి ప్రమాదవశాత్తు చేయి తగలడంతో విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి ఒకకూతురు,కుమారుడు ఉన్నారు. మృతురాలి భర్త శివ ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్సై కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

# ఉప్పల్ రింగు రోడ్డులో ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్






**ద్విచక్ర వాహనాలకు అక్రమంగా అమర్చిన సైలెన్సర్ల తొలగింపు..జరిమానా విధింపు..**

**ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి**

**ఉప్పల్,డిసెంబర్ 26(సూర్యరేఖ)** రాచకొండ పోలీస్ కమీష నరేట్ పరిధిలోని ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు శుక్ర వారం ఉప్పల్ రింగ్ రోడ్డులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ (ఎస్ హెచ్ ఓ ) ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో అక్రమంగా అమర్చిన సైలెన్సర్లతో భారీ ఎత్తున శబ్ద కాలుష్యానికి పాల్పడడమే కాకుండా ఇతర వాహనదారులను తీవ్ర అసౌకార్యానికి గురి చేస్తున్న బైకర్లపై చర్యలు తీసుకున్నారు. అలాంటి 13 ద్విచక్ర వాహనాలను గుర్తించి సైలెన్సర్లను తొలగించారు.అంతేకాకుండా ఒక్కో బైకర్ పై రూ.1000 జరిమానా విధించారు. అంతటితో ఆగకుండా వారిచేతనే బైక్ లకు నూతన సైలెన్సర్లను అమర్చింప జేశారు. నిభందనలు ఉల్లంఘించి రెండోసారి కూడా పట్టుబడితే చార్జిషీట్ దాఖలు చేసి కోర్టులో ప్రవేశపెట్టి చట్ట ప్రకారం కఠిన చర్యలకు పాల్పడుతామని హెచ్చరించారు. అలాగే వాహనదారులు నూతన సంవత్సర వేడుకలకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. లేకపోతే చర్యలు తప్పవన్నారు.ఈ ప్రత్యేక డ్రైవ్ కార్య క్రమంలో ఆర్ఎస్ఐ బాలనరేష్, భారతితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# జీ స్టోర్ ను ప్రారంభించిన మైనంపల్లి హనుమంతరావు







**రామయంపేట,డిసెంబర్27(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో శుక్రవారం సిద్దిపేట చౌరస్తా కామారెడ్డి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జీ స్టోర్ సూపర్ మార్కెట్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన సూపర్ మార్కెట్ లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జీ స్టోర్ సూపర్ మార్కెట్ యజమాన్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు దాకి స్వామి, కౌన్సిలర్లు దేమే యాదగిరి,సుందర్ చిలుక గంగాధర్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్, కంభం పాటి విప్లవ కుమార్,పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి కలగాలని నివాళులర్పించిన ఐఎన్టీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎన్.ధనుంజయ



**రాజేంద్రనగర్,డిసెంబర్27** దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ చెరుగని ముద్రవేశారని ఐఎన్టీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎన్.ధనుంజయ అన్నారు.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని వ్యాఖ్యానించారు.శుక్రవారం ఈ మేరకు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆయన మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటించారు.మన్మోహన్ సింగ్ దేశానికి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి కలగాలని మరణం పాటించి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ధనుంజయ మాట్లాడుతూ...గత కాంగ్రెస్ పాలనలో ఆర్థిక పరంగా దేశాన్ని ముందుకు నడిపారని గుర్తు చేసుకున్నారు. పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్న సమయంలో ఆర్థిక మంత్రిగా ఆయన చూపిన చొరవ నేటికి మరువలేనిదని గుర్తు చేశారు.ఆయన సంస్కరణలు భావితరాలకు ఆదర్శ మని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ కాలిక్, సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి,రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,వెంకటేష్,రవీందర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, ఉపేందర్, శ్రీనివాస్, గోపి, రాము,గోల్కొండ యాదయ్య, నరసింహ యాదవ్,ఓం ప్రకాష్, శ్రీనివాస్, విగ్నేష్,గోపికృష్ణ, హరీందర్ సింగ్, సహదేవ్, నయీమ్, రాంబాబు,బాస శీను, గట్టయ్య, మధుబాబు, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## స్వామియే శరణం అయ్యప్ప..

**శ్రీ లక్ష్మీనరసింహ స్వామి భక్త సమాజ ఆధ్వర్యంలో పడిపూజ..**





**కార్వాన్,డిసెంబర్ 27** సబ్జీ మండి ఉప్పరబస్తీలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి భక్త సమాజ గోవింద్ గురు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా పడి పూజ జరిగింది.అయ్యప్ప స్వాములు 41 రోజుల దీక్షలో భాగంగా కన్య స్వామి సాయి నందు కుటుంబ సభ్యులతో సబ్జీ మండి ఉప్పర్ బస్తీలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో పడి పూజ నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అయ్యప్ప భక్తి పాటలు,పేటతుల్లి నృత్య ప్రదర్శన వచ్చిన భక్తులను మంత్ర ముగ్ధులను చేశారు.స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి శరణు ఘోషలతో ఉప్పర బస్తీ మార్మోగింది.పడి పూజ అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన ప్రసాద (బిక్ష) వితరణ నిర్వహించారు.ఈ పడిపూజ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి భక్త సమాజ సన్నిధాన మహా గురుస్వామి మోగిలి గోవిందసాగర్,గురు స్వామి శ్రీనాథ్ సాగర్, కునాల్, శత్రు సింగ్,కార్తీక్ ,పేరు స్వాములు కేమోజు శ్రీనివాస్, నాగేష్ , రాజు,కన్య స్వాములు,సాయి నందు, మల్లికార్జున్,వెంకటేష్ ,రిషి,శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్,ఉప్పర బస్తీ అధ్యక్షులు ఆవు శెట్టి శ్యాంసుందర్ సాగర్,ప్రధాన కార్యదర్శి భవీన్ కుమార్,ఆకుల రాజు,గిరిధర్ సాగర్,ఆవుశెట్టి ప్రేమ్ సాగర్,ఆవుశెట్టి చిన్న,ఆకుల లకన్, స్థానిక బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

## తేనేటి విందుకు హాజరైన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు..





**శివంపేట్,డిసెంబర్ 27 (సూర్యరేఖ)** శివంపేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ స్వగృహానికి తేనీటి విందుకు మైనంపల్లి హనుమంతరావు హాజరైనారు.ఈ సందర్భంగా శివంపేట మండల కేంద్రంలోని వివిధ సమస్యల గురించి పరిష్కరించడం జరిగింది. ఇందుకు మైనంపల్లి హనుమంతరావు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఆంజనేయులు గౌడ్,మహిపాల్ రెడ్డి, బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,కొడకంచి సుదర్శన్ గౌడ్, కొడకంచి రవీందర్ గౌడ్, గణేష్,జంగం నాగేష్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట ఎస్సై చల్ల మధుకర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన

**పిల్లుట్ల కాంగ్రెస్ యువ నాయకులు..**






**శివంపేట్,డిసెంబర్27(సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలోని ఎస్ఐ చల్ల మధుకర్ ని పిల్లుట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్, బొమ్మిడాల శంకర్,పిల్లి మధు,పెద్దపులి సతీష్,దినేష్ రెడ్డి,పిల్లి చిన్న మధు,కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్యూటీ ఫ్రీ మద్యం ముసుగులో లిక్కర్ వ్యాపారం

**పట్టుబడిన కానిస్టేబుల్,హెూంగార్డులు**
**ఐదుగురిపై కేసు నమోదు**
**రూ.15 లక్షలు,మూడు కార్ల స్వాధీనం**



**రాజేంద్రనగర్,డిసెంబర్27** డ్యూటీ ఫ్రీ లిక్కర్ దుకాణాల నుంచి మద్యాన్ని పలువురు ప్యాసింజర్ల పేరుతో కొనుగోలు చేసి అక్రమంగా విక్రయిస్తున్న ఓ కానిస్టేబుల్,హెూంగార్డులపై పోలీసులు కేసు నమోదు చేశారు.నూతన సంవత్సర వేడుకల కోసం భారీగా మద్యాన్ని కొనుగోలు చేసి దాచిపెట్టారు.సుమారు రూ.15 లక్షల విలువ చేసే మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెంట్ కృష్ణప్రియ తెలిపిన వివరాల ప్రకారం. శంషాబాద్ రాయల్ విల్లాస్ లో నివాసముండే ఎంగెమ్యా నాయక్(37) ఆర్ జిఐ ఏ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు.అతనితో పాటు కడప జిల్లా సింగవారిపల్లికి చెందిన హరీష్ కుమార్ రెడ్డి(24) సాఫ్ట్వేర్ ఇంజనీర్ మాదాపూర్ లో ఉంటున్నాడు.కృష్ణా జిల్లా పామర్రుకు చెందిన పొట్లూరి రాఘవేంద్రరావు(36)ఆర్ట్ బోటిక్ హెూటల్లో మేనేజర్ గా పని చేస్తున్నాడు.రాజేంద్రనగర్ బుద్వేల్ లో నివసించే బండారి లింగయ్య ఆర్జిఐఏ పోలీస్ స్టేషన్లో హెూంగార్డ్.హైదరాబాద్ కు చెందిన మహేశ్వర్ బండారి లింగయ్యకి అసిస్టెంట్ గా పని చేస్తున్నాడు.కాగా గెమ్యానాయక్ శంషాబాద్ పోలీస్ కానిస్టేబుల్ గా గత రెండున్నర సంవత్సరాలుగా పనిచేస్తున్నాడు.బండారి లింగయ్య గత ఐదు సంవత్సరాలు నుంచి హెూంగార్డుగా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నాడు.ప్రయాణికులను బోర్డింగ్ లో దింపేందుకు పై అధికారికి తెలియజేసినట్లు వారు వీఐపీల కోసం ప్రోటోకాల్ విధులు నిర్వహించేవారు.ఈ క్రమంలో హైదరాబాద్ డ్యూటీ ఫ్రీ షాప్ లోని బిల్లింగ్ కౌంటర్ లో పనిచేస్తున్న మహేందర్ తో పరిచయం ఏర్పడింది.విదేశీ దేశాల నుంచి ఇండియన్ ఇంటర్నేషనల్ ప్రయాణికులు వచ్చినప్పుడు గెమ్యానాయక్ బండారి లింగయ్య డ్యూటీ ఫ్రీ బాటిల్స్ కు సంబంధించి ప్రయాణికుల పాస్పోర్ట్ బోర్డింగ్ పాస్ తో దుకాణంలో బాటిళ్లను కొనుగోలు చేయడానికి వారిని సంప్రదించారు.దీని నుంచి ఒక్కొక్కరు15 నుండి 20 బాటిళ్లు సేకరిస్తున్నారు.వారికి విమానాశ్రయంలో ప్రత్యామ్నాయ విధులు ఉన్నాయి,కాగా శుక్రవారం హైదరాబాద్ డ్యూటీ ఫ్రీ బాటిళ్లను సేకరించడం,రవాణా చేయడం,విక్రయించడం వంటి విశ్వసనీయ సమాచారం మేరకు డిటిఎఫ్ శంషాబాద్ బృందం విధులు ముగించుకొని రిలీవ్ అయిన గెమ్యా నాయక్ కారును పట్టుకున్నారు.హరీష్ కుమార్ ఓఆర్ఆర్ ఎగ్జిట్ శంషాబాద్ వద్ద రాయల్ సెల్యూట్ బాటిళ్లను సేకరించడానికి వచ్చినప్పుడు పట్టుకున్నారు.దీంతో వెతకగా 6 హైదరాబాద్ డ్యూటీ ఫ్రీ మద్యం సీసాలు,నాలుగు డిఫెన్స్ మద్యం సీసాలు దొరికాయి.విచారణలో గెమ్యానాయక్ 16 గోల్డ్ టేబుల్ బాటిళ్లను రాఘవేంద్రరావుకు తన ఆర్ట్ బోటిక్ హెూటల్,గొలిదొడ్డి లో డెలివరీ చేసి తన కారులో ఉంచినట్లు వెల్లడించాడు.వెంటనే ఆర్ట్ బోటిక్ హెూటల్కు వెళ్లి అక్కడ రాఘవేంద్రరావు కారును వెతకగా అందులో ఎనిమిది గోల్డ్ టేబుల్ విస్కీ బాటిల్ లభ్యమయ్యాయి.ఇంకో కేసులో బండారి లింగయ్య మారుతి డిజైర్ కారు అరాంఘర్ ఎక్స్ రోడ్లో పట్టుకున్నారు.అందులో 23 డ్యూటీ ఫ్రీ మద్యం బాటిళ్లు,రెండు డిఫెన్స్ లిక్కర్ బాటిళ్లు దొరికినట్లు తెలిపారు.ఈ మేరకు లింగయ్యను అదుపులోకి తీసుకొని శంషాబాద్ పోలీసులకు అప్పగించారు.ప్రస్తుతానికి మహేశ్వర్ పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు.నిందితులను పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు.

## ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమం



**ఉప్పల్,డిసెంబర్27(సూర్య రేఖ)** ఉప్పల్ పోలీసుస్టేషన్ పరిధిలో ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు.అందులో భాగంగా శుక్రవారం సాయంత్రం ఉప్పల్ పోలీసుస్టేషన్ నుంచి మండే మార్కెట్,న్యూ భరత్ నగర్,ఉప్పల్ కామన్ నుంచి మళ్ళీ పోలీసుస్టేషన్ వరకు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి,పలు షాపులకు సూచనలు చేశారు.వైన్ షాపులు,బార్ల ముందు అక్రమ పార్కింగ్ చేయరాదని పేర్కొన్నారు.ప్రతి షాప్ కు సీసీ కెమెరాలు ఉండాలన్నారు.అర్ధరాత్రి వరకు వాణిజ్య సముదాయాలు నిర్వహించకూడదని,నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.పోలీసులు నిర్వహించే కార్యక్రమాలకు ప్రజలు,వ్యాపారస్తులు సహకరించాలని ఎస్సై చిరంజీవి విజ్ఞప్తి చేశారు.

## మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి.. మహమ్మద్ యాసీన్ అయుబి




**రాజేంద్రనగర్,డిసెంబర్27** డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా చరిత్ర పుటల్లో నిలిచిపోతారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ యాసీన్ అయుబి అన్నారు.మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి మహమ్మద్ యాసీన్ అయుబి శ్రద్ధాంజలి ఘటించారు..ఈ సందర్భంగా యాసిన్ అయ్యుబి మాట్లాడుతూ. మన్మోహన్ సింగ్ నేటి యువతకు ఆదర్శనీయడని కొనియాడారు.ఆయన అనుసరించిన ఆర్థిక సంస్కరణలు నేటికీ అమలు కావడం గొప్ప విషయం అని కొనియాడారు. మన్మోహన్ తన సుదీర్ఘ ప్రస్థానంలో అనేక ఉన్నత పదవులు చేపట్టారని,ఆయా పదవులను సమర్థవంతంగా నిర్వర్తించారని కీర్తించారు. దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని మహమ్మద్ యాసీన్ అయుబి కొనియాడారు.ఉపాధి హామీ,ఆధార్, ఆర్టీఐ, విద్యా హక్కు చట్టం తీసుకువచ్చారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ నయీముద్దీన్,మసూద్ పటేల్,సాజిద్ పటేల్,ఇషాక్,జాఫర్,షేక్ అక్రమ్,షబ్బీర్,మోసం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు






**కొల్చారం,డిసెంబర్27(సూర్య రేఖ)** గత రెండు రోజుల క్రితం కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామం వద్ద ఫ్లెక్సీలు తీస్తుండగా కరెంట్ షాక్ తో మరణించిన నవీన్,ప్రసాద్ కుటుంబాలను కిష్టాపూర్ గ్రామానికి వచ్చి బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జరిగిన సంఘటన చాలా బాధాకరమని వారిని ఓదార్చారు.మృతి చెందిన ఇద్దరి కుటుంబాలకు తన వంతు సహాయంగా ఒక్కొక్కరి కుటుంబానికి రూ.5 లక్షలు తన వంతు సహాయంగా ఇస్తానని హామీ ఇచ్చారు.అలాగే విద్యుత్ శాఖ ద్వారా చేరో రూ.5 లక్షలు ఏగ్రికేషణ్ నెల రోజుల్లో వచ్చే విధంగా విద్యుత్ అధికారులతో మాట్లాడారు.మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా ఆదుకుంటామని మైనంపల్లి హనుమంతరావు అన్నారు. అనంతరం ఈ బాధ్యతలను మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి,కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్,మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్,మెదక్ జిల్లా అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి,మాజీ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,టీపీసీసి రాష్ట్ర నాయకులు సుప్రభాత రావు,కిష్టాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం, నాయకులు నర్సాగౌడ్,ఎంబరి రాజయ్య, శ్యామ్, కోళ్ల సత్యం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అయ్యప్ప స్వామి దేవాలయంలో 18 వ మహా పడిపూజ





**రామాయంపేట,డిసెంబర్27(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో 18 వ మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గౌరి గారి మల్లారెడ్డి గురు స్వామి తెలిపారు. శరణమయ్యప్ప..శరణమయ్యప్ప..అంటూ అయ్యప్ప భక్తుల శరణు ఘోషతో ఈ ఆలయంలో మారుమోగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి, స్థానిక మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ గురు స్వామీ,మర్కు నగేష్ గురుస్వామి, దారం నాగరాజు, ఉదయ్,కృష్ణమూర్తి,శ్రీనివాస్ గౌడ్,భరత్ కుమార్ (బాలు) అర్చకులు కపిల్ శర్మ,అమిత్ మిశ్రతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారనీ గురు స్వామి మల్లారెడ్డి తెలిపారు.ఈ మహా పడిపూజ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన తెలిపారు.

## కొల్చారం జైన తీర్థాంకరుడు పార్శ్వ నాథుని మంగళ పాద ప్రతిష్టాపన



**కొల్చారం,డిసెంబర్27(సూర్య రేఖ)** మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారంలో ప్రసిద్ధ 23వ జైన తీర్థాంకరుడు పార్శ్వనాథుని మంగళ పాద ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ప్రసన్న సాగర్ మహా రాజు ప్రేరణ,ఆశీర్వాదంతో కొల్చారంలోని వీరభద్ర ఆలయ ప్రాంగణంలో 1984లో పార్శ్వనాథుడు బయల్పడిన ప్రదేశంలో జైనమతస్తుల ఆధ్వర్యంలో నరేందర్ జెన్ విజయ్ ఇచ్చిన నక్ష ప్రకారం గద్దెను,ఛత్రి ఆకారంలో గోపుర నిర్మాణం చేశారు.ఈ నిర్మాణానికి శ్రీమాన్ కన్యాల గంగా లాల్,శాంతి లాల్,మనోజ్ జాంత్రి వారి కుటుంబం రూ.10 లక్షలు ఆర్థిక సహాయం అందించారు.కాగా శుక్రవారం పండితులు దామోదర్,రాజు ప్రత్యేక పూజలు, పుణ్యాహ వాచనం,మంగళ పాద ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జైనులు స్థానిక ప్రజలతో కలిసి విశ్వనాథునికి మంగళ హారతులు ,ప్రత్యేక కీర్తనలు ఆలపించారు. పార్శ్వ నాథుని పుణ్య పాదాల దర్శనం చేసుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్ర మంలో అజయ్,సుమేర్ చంద్ పాండ్య, గ్రామ పెద్దలు కరెంటు రాజాగౌడ్, ప్రభా కర్,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో ఉప్పల్ నియోజకవర్గం ముందంజలో ఉంది

**- మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి**



**ఉప్పల్,డిసెంబర్27(సూర్య రేఖ):**ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ పరిధిలో జరిగిన కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి పాల్గొన్నారు.నాచారం డివిజన్ పరిధిలో సభ్యత్వ నమోదు జిల్లా సభ్యులు,ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం అన్ని డివిజన్లకు సంబంధించిన క్రియాశీలక సభ్యత్వ నమోదు,బూత్ కమిటీ పత్రాలను జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ..అర్బన్ జిల్లా పరిధిలో అన్ని నియోజకవర్గాలలో ఉప్పల్ నియోజకవర్గం అత్యధిక సభ్యత్వాలతో ముందంజలో ఉందన్నారు.బూత్ కమిటీల నియామకం జరుగుతుంది.అనంతరం డివిజన్ అధ్యక్షులు,జిల్లా అధ్యక్షుల నియామకం జరుగుతాయని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,ఎన్నికల సహ ఇంచార్జ్ రావుల బాలకృష్ణా గౌడ్,ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్, రాష్ట్ర గిరిజన మోర్చ ప్రధాన కార్యదర్శి రవి నాయక్,బండారు వెంకట్రావు,సోమశేఖర్ గౌడ్, మల్కా ప్రకాష్,నవీన్ కుమార్,చంద్రమౌళి,యోగేశ్వర్ రెడ్డి,రాజిరెడ్డి,రఘుపతి గౌడ్,రజనీకాంత్ రెడ్డి,అంబటి వెంకటా చలంరావు,శ్రీధర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సాయి మల అయ్యప్ప స్వామి ఆలయ ప్రతిష్ట వార్షికోత్సవం

**- పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,డిసెంబర్27(సూర్య రేఖ)** కాప్రా డివిజన్ సాయిరాంనగర్ సాయిబాబానగర్ లోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ షష్టమ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డిలు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.శ్రీ సాయి సేవా ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గణపతి హెూమం,కలశాభిషేకం,కోటి తులసి అర్చన,పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తుని చాటుకున్నారు.చుట్టూ పరిసర ప్రాంతం అంతా అయ్యప్ప నామస్మరణతో మారు మోగింది.తదుపరి 2000 మందికి అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ హరినాథ్ రెడ్డి, కోశాధికారి శేఖర్ చారి,జాయింట్ కోశాధికారి ప్రసాద్,సీనియర్ నాయకులు బండారి నీలం రెడ్డి,కార్పొరేటర్ ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి,గొల్లూరి అంజయ్య , సీనియర్ నాయకులు మర్రి మోహన్ రెడ్డి,షేర్ మణెమ్మ,రజనీకాంత్ రెడ్డి, సీతారామరెడ్డి, నవీన్ గౌడ్,బంక వెంకటేష్,వివిధ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# భారత దేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణం తీరని లోటు

**-టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త కుర్మా శివకుమార్**




**తుర్కయంజాల్,డిసెంబర్ 27(సూర్య రేఖ)** ప్రపంచం గర్వించే ఆర్థికవేత్త,భారతదేశ సంస్కరణల రూపశిల్పి,దేశాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించిన గొప్ప ఆర్థికమేధావి భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త కుర్మా శివకుమార్ అన్నారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొత్త కూర్మా శివకుమార్ మాట్లాడుతూ..ప్రగతిశీల ఆర్థిక విధానాలు అమలు ఒకవైపు..సామాజిక సంక్షేమ ఫలాలను మరోవైపు అందించి..దేశరాజకీయ చిత్రపటంలో తనదైన ముద్రవేసిన నిజ ప్రజానాయకుడు,పద్మవిభూషణ్,భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల కొత్త కుర్మా శివకుమార్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఈ దేశం ఒక గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందని వారు అన్నారు.స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో ఆహార భద్రతాచట్టం,సమాచారహక్కు చట్టం,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వంటి ఎన్నో అద్భుతమైన చట్టాలను తీసుకువచ్చారని వారు గుర్తుచేసుకున్నారు.వారు ప్రధానిగా ఉన్న సమయంలో మన దేశ జీడీపీ వృద్ధి రేటు 8 నుంచి 9 శాతం నమోదు చేసి ప్రపంచంలో నెంబర్-1 గా నిలిచిందని తెలియజేశారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా భీమిరెడ్డి,కుంట గోపాల్ రెడ్డి,నారని శేఖర్ గౌడ్,మర్రి మహేందర్ రెడ్డి,కొంతం వెంకట్ రెడ్డి (జానీ),లోహిత్ రెడ్డి,వై కృష్ణ,మేకల పాండు, ఎరుకల రవి,మేకల రాములు తదితరులు పాల్గొన్నారు.

# దక్కన్ శబరిపీఠంలో.. మిన్నంటిన అయ్యప్పస్వామి భక్తుల శరణుఘోషలు..










**కేరళ రంజిత్ తాంత్రిచే శాస్త్రోక్తంగా మహామండల ఏకశిల పదునెట్టాంబడి పూజ..**

**మెట్ల పూజ తిలకించడానికి వందలాదిగా తరలి వచ్చిన భక్తులు..**

**భక్తపారవశ్యమైన కాటేదాన్ మణికంఠ హిల్స్ అయ్యప్ప ఆలయ పరిసరాలు,**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 27 :** కాటేదాన్ కొంగనెల్లి కొండ స్వామియే శరణం అన్న భక్తుల శరణుఘోశలతో మిన్నంటింది. మణికంఠ హిల్స్ లోని దక్కన శబరిపీఠం భక్త జనసంద్రంగా మారింది.శబరిమల వెళ్లలేని భక్తులకు ఇక్కడే తన దర్శనమిచ్చాడు.అక్కడి నిజరూపంతో ఆ అయ్యప్పస్వామి దక్కన్ శబరిమలగా పేరుగాంచిన కాటేదాన్ అయ్యప్ప దేవాలయంలో ఆలయ అనవాయితీ పరంపరలో భాగంగా శుక్రవారం మహా మండల పడిపూజ కార్యక్రమం అత్యంత భక్తి,శ్రద్ధలతో కూడిన నిష్టతో చేపట్టారు. తెల్లవారు జామున 5.30 గంటలకు గణపతిహెూమంతో మండల పూజ క్రతువు ప్రారంభం అయింది.అనంతరం శ్రీ అయ్యప్పస్వామివారికి నెయ్యాభిషేకాలు,బస్మాభిషేక పూజలను వందలాదిగా తరలి వచ్చిన దీక్షలో ఉన్న స్వాములతో పాటు సాధారణ భక్తులు జరిపించారు. ఆలంకార ప్రియుడైన శ్రీఅయ్యప్ప మూలవిరాట్ దేదీప్యమానంగా బంగారు ఆభరణాలు,వివిధ పుష్పాలతో అలకరించారు.దాంతో స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తులు మణికంఠుని దర్శించడానికి బారులు తీరారు.సాయంత్రం ఆరు గంటల నుంచి మండల పూజలో ప్రధాన ఘటం అయిన ఏక శిల పడునెట్టాంబడి( పద్దెనిమిది మెట్లు ) పూజా మహెూత్సవాన్ని సేవా సమితి ప్రతినిధులు, గురుస్వామి సంకూరి జయప్రకాష్ బృంధంచే శబరిమలలో జరిపే విధంగా శుక్రవారం రాత్రి దక్కన్ శబరిపీఠంలో వందలాది భక్తజనం స్వామియే శరణం అన్న వేడుకోలు నడుమ కేరళ నుంచి ప్రత్యేకంగా ఆహ్వానించిన రంజిత్ తాంత్రీ స్వామి మండల మహాపడి పూజ నిర్వహించారు.మాలాధారణ చేసిన స్వాములతో పాటు సాధారణ భక్తులు పడిపూజ కనులా వీక్షించి స్వామియే శరణం అంటూ ఆ అయ్యప్పను వేడుకున్నారు.అనంతరం ఆలంకార ప్రియుడిగా దర్శినమిచ్చిన స్వామి వారి మూలవిరాట్ దర్శింకున్నారు.ఈ సందర్భంగా అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యలో రాముగౌడ్ బృంధం ఆలపించిన భజనగీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి.ఈకార్యక్రమంలో రాజేంద్రనగర్ శాసన సభ్యుడు టి.ప్రకాష్ గౌడ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్ గౌడ్,సారంగ రవి కుమార్, వెంకటేష్,నర్సిరెడ్డి,అంజి,అర్థం శ్రీనివాస్,సిరంగి బుచ్చయ్య,వివేక్,సోమ శ్రీనివాస్,మాదవరెడ్డి,రంగ రవీందర్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలలో భక్తులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి..

**దేశాన్ని ఉన్నత స్థాయికి చేర్చిన మహెూన్నత వ్యక్తి..**

**మన్మోహన్‌సింగ్‌కు నివాళులు..**

**తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు అబ్బేసి సదాలక్ష్మి**



**రాజేంద్రనగర్,డిసెంబర్ 27** మన్మోహన్ సింగ్ దూరదృష్టిగల ఆర్థికవేత్త,విశిష్ట రాజనీతిజ్ఞుడు,పద్మవిభూషణ్ గ్రహీతగా భారతదేశాన్ని ఉన్నత స్థాయికి చేర్చిన మహెూన్నత వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు అబ్బేసి సదాలక్ష్మి అన్నారు.మైలార్ దేవులపల్లి డివిజన్ పాత ఉడంగడ్డ బస్తీలో ఆర్థిక సంస్కరణల రూపకర్త,పూర్వ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి అబ్బేసి సదాలక్ష్మి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా అబ్బేసి సదాలక్ష్మి మాట్లాడుతూ...మన్మోహన్ సింగ్ ప్రధానిగా,ఆర్థిక మంత్రిగా అనేక సంస్కరణలతో దేశాన్ని ఉన్నత స్థితికి చేర్చారని,ఆయన సేవలు భావితరాలకు ఆదర్శమని,దేశం ఒక గొప్ప మేధావిని కోల్పోయిందని,ఆయన లేని లోటు పూడ్చి లేనిదని అన్నారు.ప్రధానమంత్రి పి.వి హయాంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన ఘనత ఆయనదన్నారు. నరసింహారావు,మన్మోహన్ సింగ్ దేశాన్ని తీవ్రమైన ఆర్థిక సంక్షోభం నుండి రక్షించి,స్థిరత్వాన్ని పునరుద్ధరించారని తెలిపారు.భారతదేశాన్ని ప్రపంచ వేదికపైకి నడిపించారని పవన్ వెల్లడించారు.యుపిఎ ప్రభుత్వ హయాంలో ప్రధానిగా ఉన్న కాలాన్ని గుర్తు చేస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సమాచార హక్కు చట్టం విద్యా హక్కు వంటి పరివర్తన కార్యక్రమాలను ప్రస్తావించారు.ఈ కార్యక్రమాలు మిలియన్ల మంది జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేశాయని,ప్రజా సేవ, దేశాభివృద్ధికి ఆయన తిరుగులేని నిబద్ధతను ప్రదర్శించాయని ఆయన పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు



అమృత,సుజాత,అనసూయ, కవిత,సరిత,విజయలక్ష్మి,జయంతి,సంగీత,రాధా, దేవి,నుజారం బేగం,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై కుటుంబాన్ని పరామర్శించిన మైనంపల్లి హనుమంతరావు



**కొల్చారం,డిసెంబర్27(సూర్య రేఖ)** కొల్చారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామాన్ని సందర్శించి రెండు రోజుల క్రితం అనుమానాస్పదంగా మృతి చెందిన భిక్కనూరు ఎస్సై సాయికుమార్ కుటుంబ సభ్యులను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు పరామర్శించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి సాయికుమార్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి,కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్,మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్,మెదక్ జిల్లా అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి,మాజీ జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,టీపీసీసీ రాష్ట్ర నాయకులు సుప్రభాత రావు,కిష్టాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం,నాయకులు శ్యామ్,కోళ్ల సత్యం,మండల కాంగ్రెస్ నాయకులు మహేశ్వర్ రెడ్డి,దేవన్న గారి శేఖర్,బాలరాజు,కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించిన రాయికోడ్ మండలం కాంగ్రెస్ నాయకులు



**ఆందోల్,డిసెంబర్27(సూర్య రేఖ)** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు.ఆర్థికవేత్తగా,ఆర్బీఐ గవర్నర్ గా,రాజ్యసభ సభ్యుడిగా,ఆర్థిక మంత్రిగా,దేశ ప్రధానిగా వారు అందించిన సేవలను స్మరించుకున్నారు. దేశం గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోయిందన్నారు.వారి మరణం దేశానికి తీరని లోటు అన్నారు.మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా పనిచేసిన కాలంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందన్నారు.ఈ సందర్భంగా వారు చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు.మాజీ ప్రధాని పీ.వీ.నర్సింహారావు మార్గదర్శకంలో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశాన్ని సంక్షోభం నుండి గట్టెక్కించిన ఘనత మన్మోహన్ సింగ్ కు దక్కిందన్నారు. ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నో అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ కు దక్కిందన్నారు.దివంగత నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆత్మ శాంతించాలని కోరుకున్నారు.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన చిత్రపటానికి సంతాపం తెలిపారు.రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య,మండలం పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు,వీరభద్రేశ్వర టెంపుల్ నూతన చైర్మన్ సతీష్ కులకర్ణి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేదారినాథ్,యేసయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్,నాయకులు డాక్టర్ వెంకటేశం,నాగ్వార్ జ్ఞానయ్య ముదిరాజ్, ఇటికెపల్లి ఆగమయ్య తదితరులు పాల్గొని సంతాపం ప్రకటించారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించిన గొట్టే గోపాల కృష్ణ యాదవ్



**రాజేంద్రనగర్,డిసెంబర్27 :** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గొట్టే గోపాల కృష్ణ యాదవ్ నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మైలార్ దేవు పల్లి రాజేంద్రనగర్ డివిజన్ ప్రెసిడెంట్ లు ధనుంజయ్,బొక్క ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,హరీష్ రెడ్డి,పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు భారీఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ చేసిన సేవలను ఆయన కొనియాడారు.

## ప్రజావాణి లో 154 అర్జీలు

**సెలవు దినం అయినా కొనసాగిన ప్రజావాణి**

**హైదరాబాద్ :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్లో శుక్రవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 154 అర్జీలు అందాయి. ప్రజావాణి ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి, అర్జీలపై ఎండార్స్ మెంట్ చేసి చిన్నారెడ్డి, దివ్య సమస్యలను పరిష్కరించారు.


# బిజినెస్

## రూ'పాయే'.. డాలర్ @ 85.27



అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ వరుస పతనం కొనసాగుతోంది. గురువారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 12 పైసలు క్షీణించి 85.27 కనిష్ట స్థాయికి దిగజారి.. భారత కరెన్సీ చరిత్రలోనే అత్యంత కనిష్టానికి పడిపోవడం గమనార్హం. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి విలువ 85.23 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 85.28 కనిష్ట స్థాయిని తాకి.. తుదకు 85.27 స్థాయిలో ముగిసింది. డిసెంబర్ నెల చివరి రోజులు కావడంతో ఫారెక్స్ ట్రేడర్లు తమ చెల్లింపుల డిమాండ్‌ను చేరుకోవడానికి డాలర్ల కొనుగోళ్లకు ఎగబడుతున్నారు. ఇప్పటికే డాలర్‌కు పెరిగిన డిమాండ్‌ను మరింత పెంచుతోంది. మరోవైపు దేశ ఆర్థిక వ్యవస్థలో చోటు చేసుకుంటున్న అత్యంత బలహీనమైన గణంకాలు, స్టాక్ మార్కెట్ల వరుస పతనం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడం, పేలవ ఎగుమతుల తీరు, దిగుమతులు పెరగడం తదితర అంశాలు రూపాయి విలువను బక్కచిక్కేలా చేస్తోందని నిపుణులు పేర్కొంటున్నారు. డాలర్‌తో రూపాయి మారకం విలువ పడిపోవడంతో ఇప్పటికే వాహన కంపెనీలు ధరలు పెంచడాన్ని ప్రారంభించాయి. ఇదే బాటలో ఎలక్ట్రానిక్స్, చమురు, బంగారం, ఇతర దిగుమతి ఉత్పత్తులు భారం కానున్నాయి.

## సర్వర్ డౌన్ - నిలిచిన ఐఆర్‌సీటీసీ సేవలు




రైల్వే టికెట్ల బుకింగ్ కోసం ఏర్పాటైన ఐఆర్‌సీటీసీ వెబ్ సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. మెయింటెనెన్స్ కారణంగా సర్వర్ డౌన్ అయ్యింది. ఫలితంగా గురువారం ఉదయం కొన్ని గంటల పాటు ఐఆర్‌సీటీసీ సేవలు నిలిచిపోయాయి. ఉదయం తత్కాల్ టికెట్స్ బుకింగ్ సమయంలో ఈ సమస్య తలెత్తడంతో యూజర్లు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్ ఓపెన్ అవ్వడం లేదని పలువురు యూజర్లు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. తాము రైలు ప్రయాణ టికెట్లు బుక్ చేసుకోలేకపోతున్నామంటూ పేర్కొంటున్నారు. ఈ సమస్యపై ఐఆర్‌సీటీసీ స్పందించింది. మెయింటెనెన్స్ కారణంగా ఈటికెట్ సేవలు అందుబాటులో లేవని తెలిపింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. టికెట్ రద్దు చేసుకోవడానికి, ఫైల్ టీడీఆర్ కోసం కస్టమర్ కేర్ నెంబర్ 14646, 08044647999, 08035734999కు ఫోన్ చేయాలని, లేదంటే మెయిల్ చేయాలని సూచించింది. కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం కలగడం ఈ నెలలో ఇది రెండో సారి. రెండు వారాల క్రితం కూడా ఇదే సమస్య తలెత్తిన విషయం తెలిసిందే. అప్పుడు కూడా తత్కాల్ బుకింగ్ సమయంలోనే సమస్య తలెత్తింది. తరచూ ఇలాంటి సమస్యల కారణంగా ప్రయాణికులు తీవ్ర అసహకానికి గురవుతున్నారు.

# బీఎస్ఎన్ఎల్ గుడ్‌న్యూస్..

## ఒక నెల పాటు ఉచిత ఇంటర్నెట్ సదుపాయం!


ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ తన ఆఫర్లతో జియో, ఎయిర్‌టెల్, విలకు టెన్షన్ పెంచుతోంది. జియోకు తక్కువ యూజర్ బేస్ ఉండవచ్చు కానీ కంపెనీ ప్రైవేట్ కంపెనీల కంటే చాలా చౌకగా, మెరుగైన ఆఫర్‌లతో ప్లాన్‌లను కలిగి ఉంది. ధరల పెంపు తర్వాత మిలియన్ల మంది వినియోగదారులు జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియాల నుంచి బీఎస్ఎన్ఎల్‌కు మారడానికి ఇదే కారణం.. దీూచీూ% మరింత డేటా అవసరమయ్యే కోట్లాది మంది వినియోగదారులకు ఉచిత డేటా ఆఫర్‌ను తీసుకొచ్చింది. మీరు కూడా ఏదైనా పని చేస్తే, దాని కోసం మీకు రోజువారీ మొబైల్ డేటా తక్కువగా వస్తుంది. ఇప్పుడు బీఎస్ఎన్ఎల్ ఈ టెన్షన్‌కు స్వస్తి పలికింది. బీఎస్ఎన్ఎల్ కస్టమర్లు 1 నెల పాటు ఉచిత ఇంటర్నెట్‌ని పొందే ప్లాన్‌ను తీసుకువచ్చింది. బీఎస్ఎన్ఎల్ అద్భుతమైన బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది. రెండు ప్లాన్‌లలో కంపెనీ వినియోగదారులకు 1 నెల పాటు ఉచిత ఇంటర్నెట్ కనెక్షన్‌ను అందిస్తోంది. రెండు బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్‌ల ధర 500 రూపాయల కంటే తక్కువ. మీరు తక్కువ ఖర్చుతో ఎక్కువ డేటాను పొందవచ్చు. కంపెనీ రెండు ప్లాన్‌ల గురించి తెలుసుకుందాం. దీూచీూ పండుగ ఆఫర్‌లో ఉచిత డేటాను ఇస్తోంది. కంపెనీ తన ఫైబర్ బేసిక్ నియో, ఫైబర్ బేసిక్ బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్‌లతో ఈ ఆఫర్‌ను అందిస్తోంది. మీరు ఒకేసారి మూడు నెలలపాటు ఏదైనా ప్లాన్ తీసుకున్నప్పుడు మాత్రమే మీరు ఉచిత ఇంటర్నెట్ ప్రయోజనం పొందుతారు. దీూచీూ ఫైబర్ బేసిక్ నియో ప్లాన్ ధర రూ.449 మాత్రమే. ఈ ప్లాన్‌లో మీరు నెలకు 3.3%ఐదీ% డేటాను పొందుతారు. అంటే మీరు ఒక నెలలో 3300+దీ డేటాను ఉపయోగించవచ్చు. ఇది మీకు 30వీఎజూం హై స్పీడ్ కనెక్టివిటీని అందిస్తుంది. ఇది మొబైల్‌లో అందుబాటులో ఉన్న డేటా




వేగం కంటే చాలా ఎక్కువ. మీరు మొత్తం 300+దీ డేటాను వినియోగించుకుంటే, మీరు 4వీఎజూం వేగం పొందుతారు. బీఎస్ఎన్ఎల్ ఫైబర్ బేసిక్ నియో ప్లాన్‌తో మీరు అన్ని నెట్‌వర్క్‌లకు ఉచిత కాలింగ్ కూడా పొందుతారు. మీరు కలిసి 3 నెలల ప్లాన్‌ను కొనుగోలు చేస్తే, మీరు ప్లాన్‌పై రూ. 50 తగ్గింపు కూడా పొందుతారు. బీఎస్ఎన్ఎల్ ఫైబర్ బేసిక్ ప్లాన్ ధర రూ. 499. మీకు మరింత డేటా స్పీడ్ కావాలంటే మీరు దాని కోసం వెళ్ళవచ్చు. ఈ ప్లాన్‌లో కూడా కంపెనీ వినియోగదారులకు 3300+దీ డేటాను అందిస్తుంది. మీరు 50వీఎజూం వేగం ఉంటుంది. ఫైబర్ బేసిక్ నియో ప్లాన్ వలె, ఇది కూడా డేటా పరిమితిని పూర్తి చేసిన తర్వాత మీకు 4వీఎజూం వేగాన్ని అందిస్తుంది. ఈ ప్లాన్ మీకు లోకల్ మరియు ూణ కోసం ఉచిత అపరిమిత కాలింగ్‌ను కూడా అందిస్తుంది. ఫైబర్ బేసిక్‌ను ఒకేసారి 3 నెలల పాటు కొనుగోలు చేస్తే, మీకు రూ.100 తగ్గింపు కూడా లభిస్తుంది. మీరు ఈ బీఎస్ఎన్ఎల్ ప్లాన్‌లను పొందాలనుకుంటే ఇది పరిమిత కాల ఆఫర్. మీరు ఈ ప్లాన్‌ని డిసెంబర్ 31లోపు కొనుగోలు చేస్తే, మీకు తగ్గింపుతో ప్లాన్ లభిస్తుంది. మీరు ఒకేసారి 3 నెలల ప్లాన్‌ని కొనుగోలు చేసినప్పుడు మాత్రమే ఉచిత ఇంటర్నెట్ సేవ అందుబాటులో ఉంటుందని గుర్తుంచుకోండి.

# స్టార్టప్‌లకు గడ్డుకాలం.. ట్రాక్సన్ రిపోర్ట్ వెల్లడి

**బెంగళూరు :** భారత్‌లోని స్టార్టప్ సంస్థలు గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతోందని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రచారానికి, స్టార్టప్‌ల్లో నెలకొన్న వాస్తవ పరిస్థితికి చాలా వ్యత్యాసం కనపడుతోంది. ఒకప్పుడు భారతీయ టెక్ వెంచర్లలో వందల కోట్ల డాలర్లు పెట్టుబడిగా పెట్టడానికి ఆసక్తి చూపిన విదేశీ ఇన్వెస్టర్లు ఇటీవల కాలంలో దానికి భిన్నమైన వైఖరిని అవలంభిస్తున్నారు. దీంతో ఔత్సాహిక వ్యాపారవేత్తలకు నిధుల కొరత వెంటాడుతోంది. ఈ ఏడాది అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో భారత్ స్టార్టప్‌లలో పెట్టుబడులు భారీగా తగ్గాయని ట్రాక్సన్ (అంతర్జాతీయంగా స్టార్టప్‌లపై అధ్యయన సంస్థ) గురువారం ఓ నివేదికలో వెల్లడించింది. ప్రస్తుత క్యూ4లో 1.8 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.15,350 కోట్లు) నిధులు సమకూరాయి. గత మూడేళ్లకాలంలో ఇదే అత్యంత తక్కువ కావడం గమనార్హం. సెప్టెంబర్ త్రైమాసికంలోని 3.5 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.29,845 కోట్లు) నిధుల సమీకరణతో పోల్చితే క్యూ4 నిధుల్లో 47.5 శాతం పతనం చోటు చేసుకుంది. 2023 క్యూ4లోని 2.7 బిలియన్ డాలర్ల (రూ.23వేల కోట్లు)తో పోల్చినా 33.3 శాతం క్షీణత నమోదైందని ట్రాక్సన్ తన వార్షిక రిపోర్ట్‌లో వెల్లడించింది. 2021లో మొత్తంగా 37.2 బిలియన్ డాలర్ల నిధుల సమీకరణ జరగ్గా.. 2022లో 25.4 బిలియన్ డాలర్లు, 2023లో 10.7 బిలియన్లు మాత్రమే స్టార్టప్‌లకు నిధులు చేరాయి. 2024లో స్టార్టప్‌ల తొలిసారి నిధుల సమీకరణలో 40 శాతం తగ్గుదల నమోదైంది. అంటే కొత్త స్టార్టప్‌లు మరింత గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్నాయని స్పష్టమవుతోంది. దేశ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న బలహీనతలు, డిమాండ్‌లో తగ్గుదల స్టార్టప్ నిధులకు ప్రధాన సవాళ్లుగా నిలుస్తున్నాయని నిపుణులు భావిస్తున్నారు.




# నిరాశపరిచిన రోహిత్ శర్మ

# స్పోర్ట్స్

జైస్వాల్, కోహ్లీ, ఆకాశ్ ఔట్.. ఇండియా 164/5

మెల్‌బోర్న్: మెల్‌బోర్న్ టెస్టు రెండో రోజు మూడవ సెషన్‌లో అనూహ్య పరిణామం చోటుచేసుకున్నది. ఆఖరి క్షణాల్లో వరుసగా ఇండియా మూడు వికెట్లను కోల్పోయింది. హాఫ్ సెంచరీ చేసిన జైస్వాల్ రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత బోలాండ్ బౌలింగ్‌లో కోహ్లీ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. 153 రన్స్‌కు రెండు వికెట్లు కోల్పోయి.. స్థిరంగా ఆడుతున్నట్లు కనిపించిన ఇండియా అకస్మాత్తుగా మరో రెండు వికెట్లను చేజార్చుకున్నది. నైట్‌వాచ్‌మెన్‌గా వచ్చిన ఆకాశ్ దీప్ కూడా పెవిలియన్ బాటపట్టాడు. 13 బంతులు ఆడిన అతను డకౌట్ అయ్యాడు. ప్రస్తుతం పంత్, జడేజా క్రీజ్‌లో ఉన్నారు. మూడవ వికెట్‌కు కోహ్లీ, జైస్వాల్ మధ్య 102 పరుగుల భాగస్వామ్యం ఏర్పడింది. జైస్వాల్ రనౌట్ అయిన కొన్ని బంతుల తేడాలోనే కోహ్లీ ఔటయ్యాడు. జైస్వాల్ 82, కోహ్లీ 36 రన్స్ చేసి నిష్క్రమించారు. నైట్‌వాచ్‌మెన్ ఆకాశ్ దీప్ డకౌట్ అయ్యాడు. బోలాండ్ అతన్ని ఔట్ చేశాడు. టీ బ్రేక్‌కు ముందు రాహుల్, రోహిత్ ఔటయ్యారు. ఆస్ట్రేలియా తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 474 రన్స్ స్కోర్ చేసిన విషయం తెలిసిందే. దీంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి.. ఇండియా 5 వికెట్ల నష్టానికి 164 రన్స్ చేసింది. పంత్ 6, జడేజా 4 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.






### జైస్వాల్ 9వ హాఫ్ సెంచరీ

మెల్‌బోర్న్: యశస్వి జైస్వాల్ హాఫ్ సెంచరీ కొట్టాడు. మెల్‌బోర్న్ టెస్టు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో అతను నిలకడగా ఆడుతున్నాడు. టెస్టుల్లో 9వ హాఫ్ సెంచరీ నమోదు చేశాడతను. 81బంతుల్లో జైస్వాల్ అర్థశతకాన్ని పూర్తి చేశాడు. మూడవ సెషన్‌లో కోహ్లీ, జైస్వాల్ ఆచితూచి ఆడుతున్నారు. కోహ్లీ కూడా నెమ్మదిగా స్కోరింగ్ చేస్తున్నాడు. ఆ ఇద్దరూ మూడో వికెట్‌కు ఇప్పటి వరకు 79 రన్స్ జోడించారు. తాజా సమాచారం ప్రకారం ఇండియా రెండు వికెట్లు కోల్పోయి 130 రన్స్ చేసింది. జైస్వాల్ 65, కోహ్లీ 30 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.

### స్టీవ్ స్మిత్ సెంచరీ.. ఆస్ట్రేలియా 474 ఆలౌట్..




మెల్‌బోర్న్ టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 474 రన్స్‌కు ఆలౌటైంది. ఆసీస్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ టెస్టుల్లో 34వ సెంచరీ నమోదు చేశాడు. అతను 140 రన్స్ చేసి ఔటయ్యాడు. స్టీవ్ స్మిత్ ఇన్నింగ్స్‌లో 13 ఫోర్లు, మూడు సిక్సర్లు ఉన్నాయి. అయితే అనూహ్య రీతిలో స్మిత్ ఔటయ్యాడు. ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో భారీ షాట్ కొట్టే ప్రయత్నంలో ఔటయ్యాడు. ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అతను 49 రన్స్ చేశాడు. ఆ ఇద్దరూ ఏడో వికెట్‌కు 112 రన్స్ జోడించారు. రెండో సెషన్ సమయంలో ఆస్ట్రేలియా 474 రన్స్‌కు ఆలౌటైంది. స్టార్క్, లయాన్ కొంత సేపు భారత బౌలర్లను సతాయించారు.


భారత బౌలర్లలో బుమ్రా నాలుగు వికెట్లు తీసుకున్నాడు. జడేజా మూడు, ఆకాశ్ దీప్ రెండు, సుందర్ ఒక వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. చివరి రెండు టెస్టుల్లో లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ రోహిత్ శర్మ.. మెల్‌బోర్న్‌లో ఓపెనర్‌గా రంగంలోకి దిగాడు. కానీ రోహిత్ తొలి ఇన్నింగ్స్‌లో నిరాశపరిచాడు. కేవలం మూడు రన్స్‌కే ఔటయ్యాడు. కమ్మిన్స్ బౌలింగ్‌లో హుక్ షాట్ ఆడబోయి క్యాచ్ ఇచ్చేశాడు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న పీవీ సింధు దంపతులు



తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు దర్శించుకున్నారు. తన భర్త వెంకట దత్తసాయి ఇతర కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఉదయం శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న సింధు దంపతులకు తితిదే అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సింధు దంపతులు స్వామి వారి అభిషేక సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వారికి పండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు. కాగా, పీవీ సింధు – వెంకట దత్తసాయి వివాహం ఈనెల 22న ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని ఓ సరస్సులో 21 ఎకరాల్లో విస్తరించిన ఒక దీవిలో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ జంట ఒక్కటైంది. ఇక పెళ్లికి సంబంధించిన ఫోటోలను కూడా సింధు సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ కూడా జరిగింది. పెళ్లి, రిసెప్షన్‌కు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# విజయ్ దేవరకొండ మాస్టర్ ప్లాన్.. ఎవరు ఊహించలేదు



రౌడీ బాయ్ 'విజయ్ దేవరకొండ' హీరోగా గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న సినిమా విడి12'. ఈ సినిమాలో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. 2025 సమ్మర్‌లో రిలీజ్ కానున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇప్పటికే రిలీజైన ఓ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ లుక్ అందరిని తెగ ఆకట్టుకుంటుంది. అయితే ఈ మూవీ కోసం విజయ్ దేవరకొండ పెద్ద మాస్టర్ ప్లానే వేసుకున్నాడు. ఇంతకీ ఆ ప్లాన్ ఏంటంటే..సినిమా టైమింగ్‌లు అర్జున్ రెడ్డి సినిమాతో పాన్ ఇండియా క్రేజ్ సంపాదించుకున్న విజయ్ దేవరకొండ కొన్ని హిట్ల తర్వాత భారీ డిజాస్టర్లను చవిచూశాడు. దీంతో పాన్ ఇండియా వైడ్ గా తిరిగి అదే క్రేజ్ ని సంపాదించుకోవడానికి ప్లాన్స్ వేసుకున్నాడు. ఈ నేపథ్యంలోనే బ్లాక్ బస్టర్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరితో విడి12' ప్లాన్ చేశాడు. అయితే ఈ సినిమా ఒకటి కాదు రెండు పార్టులుగా రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేశారట మేకర్స్. ఫస్ట్ పార్టుని 2025 సమ్మర్ కి రిలీజ్ చేయనుండగా, రెండవ పార్టుని 2026 ఆరంభంలో రిలీజ్ చేయనున్నారు. ఇక ఈ సినిమాలో విజయ్ పోలీస్ రోల్ లో కనిపించనున్నారు.సినిమా టైమింగ్‌లు మరోవైపు ఈ సినిమాలో టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్ ప్రధాన పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టుకి సత్యదేవ్ యాడ్ అవ్వడం పెద్ద ప్లస్ పాయింట్. ఇక ఈ సినిమా టైటిల్ టీజర్ రిలీజ్ చేసేందుకు గాడ్ ఆఫ్ మాసెస్ బాలకృషని సంప్రదించారు. దీనికి ఆయన కూడా ఓకే చెప్పినట్లు సమాచారం. దీంతో విజయ్ ఈ సారి హిట్టు కొట్టడం గ్యారెంటీ అంటున్నాయి ఫిల్మ్ నగర్ వర్గాలు. దీంతో దేవరకొండ అభిమానులు డబుల్ కాదు, ట్రిపుల్ ఖుషి అవుతున్నారు.



# వెంకీ మామ వారసుడి ఎంట్రీపై క్లారిటీ

తెలుగు సినిమా ఇండస్ట్రీలో వారసత్వ కథానాయకులకు కొదవలేదు. ఎన్టీఆర్, ఏఎన్నార్ కుంటుబాల నట వారసత్వం నుండి అనేక కుటుంబాలు ఇండస్ట్రీలో స్థిరపడ్డారు. ప్రధానంగా 80, 90 దశకాల్లో సినీ ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చి ఇండస్ట్రీ నాలుగు స్తంభాలుగా నిలబడ హీరోలు మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణ, అక్కినేని నాగార్జున, విక్టరీ వెంకటేష్. ఇప్పటికే చిరు వారసుడిగా రామ్ చరణ్ అదరగొడుతుంటే, బాలయ్య వారసుడి ఎంట్రీ కూడా ఫిక్స్ అయిపోయింది. ఇక నాగ్ వారసులు ఎంట్రీ ఇచ్చిన స్టార్‌డమ్ మాత్రం అందుకోలేకపోయారు. ఇక మిగిలింది వెంకటేష్ వారసుడే. తాజాగా వెంకీ వారసుడి ఇండస్ట్రీ ఎంట్రీపై క్లారిటీ వచ్చినట్లు తెలుస్తోంది. సినిమా టైమింగ్‌లు ఈ సంక్రాంతికి 'సంక్రాంతి వస్తున్నాం' సినిమాతో వెంకటేష్ అలరించడానికి సిద్ధమయ్యాడు. ఈ నేపథ్యంలోనే చిత్ర ప్రమోషన్స్ నిమిత్తం బాలకృష్ణ ఆన్ స్టాపబుల్ సీజన్ 4 కి గెస్టుగా వెళ్లనున్నారు. ఇప్పటికే ప్రోమో కూడా రిలీజై ట్రెండింగ్ లో దూసుకెళ్తుంది. అయితే ఈ షోలో వెంకటేష్ నట వారసత్వం బాలయ్య ప్రశ్నించినట్లు సమాచారం. దీనిపై వెంకీ కూడా క్లారిటీ ఇచ్చేశారట. ఇంతకీ వెంకీ మామ ఏం చెప్పాడు అనేది తెలియాలి అంటే ఈ ఎపిసోడ్ టెలికాస్ట్ అయ్యేదాకా వేచి చూడాల్సిందే. వెంకటేష్, నీరజ దంపతులకి నలుగురు సంతానం ముగ్గురు ఆడపిల్లలు ఒక కుమారుడు ఉన్నారు. 20 ఏళ్ళ కుమారుడు అర్జున్ ప్రస్తుతం అమెరికాలో చదువుకుంటున్నాడు. పెద్ద కూతురు ఆశ్రిత రెడ్డి హైదరాబాద్ రేస్ క్లబ్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే సురేందర్ రెడ్డి మనవడు వినాయక్ రెడ్డిని పెళ్లి చేసుకుంది. సినిమా టైమింగ్‌లు ఇంకా 'సంక్రాంతి వస్తున్నాం' సినిమా విషయానికొస్తే.. వెంకటేశ్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కథానాయికలు. జనవరి 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ చిత్రంలోని గోదారి గట్టు, మీను సాంగ్స్ రిలీజ్ అయ్యి చార్ట్ బస్టర్లుగా నిలిచాయి.




# మాస్ యాక్షన్ డ్రామా..

### కిచ్చా సుదీప్ మ్యాక్స్ ఎలా ఉందంటే..?

కన్నడ స్టార్ యాక్టర్ కిచ్చా సుదీప్ విక్రాంత్ రోన, కబ్జా సినిమాల తర్వాత నటించిన సినిమా మ్యాక్స్ ఈగ సినిమాతో తెలుగులో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ కబ్జా సినిమా తర్వాత మ్యాక్స్‌తో తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చాడు. విజయ్ కార్తికేయన్ డైరెక్షన్ (డెబ్యూ)లో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ మూవీ తెలుగు వెర్షన్ నేడు గ్రాండ్‌గా విడుదలైంది. మరి సుదీప్ అభిమానులు, యాక్షన్ మూవీ లవర్స్‌కు కావాల్సిన ఎలిమెంట్స్ ఉన్నాయా..? ఇంతకీ సినిమా నెటిజన్లు ఏమంటున్నారో ఓ లుక్కేస్తే..

బలమైన మాస్ యాక్షన్ డ్రామా..

డెబ్యూ విజయ్ కార్తికేయన్ బలమైన మాస్ యాక్షన్ డ్రామాను అందించాడని.. గ్రిప్పింగ్‌గా సాగే స్క్రీన్ ప్లేతో కథను నడిపించాడని అంటున్నారు. సినిమాటోగ్రఫీ, సంగీతం, నిర్మాణ విలువలు, పర్‌ఫెక్ట్ ఎడిటింగ్‌తో హద్దులు దాటకుండా తీసిన వినోదభరితమైన యాక్షన్ సినిమా అని చెబుతున్నారు. కిచ్చా సుదీప్ నుండి సాలిడ్ పెర్ఫార్మెన్స్‌తో వచ్చిన డీసెంట్ యాక్షన్ డ్రామా. మాస్ యాక్షన్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులు చూడదగ్గ సినిమా. యాక్షన్ ప్రియులకు విజువల్ ఫీస్ట్‌లా ఉంటుందని నెటిజన్ల టాక్. ఈ సినిమాలో కిచ్చా సుదీప్ యాక్టింగ్, స్క్రీన్ ప్రజెంటేషన్, విజయ్‌కార్తికేయ డైరెక్షన్, స్క్రీన్‌ప్లే అజనీష్ బి లోక్‌నాథ్ బీజీఎం స్టోరీ టెల్లింగ్, స్క్రీన్ టైం పాజిటివ్ అంశాలు.. నెగెటివ్ అంశాలు ఏం లేవు. బాద్ షా బ్యాంగ్‌తో కమ్ బ్యాక్ ఇచ్చాడని ఓ నెటిజన్ కామెంట్ పెట్టాడు. ఒక రాత్రి జరిగే కథ. ఫస్ట్ హాఫ్ గ్రిప్పింగ్‌గా సాగుతుంది. సెకండాఫ్‌లో కిచ్చా సుదీప్ సాలిడ్ అండ్ మాస్ పర్‌ఫార్మెన్స్‌తో వన్ మ్యాన్ షోలా నడుస్తుంది. ట్విస్టులు, మలుపులు. మాస్ సాంగ్ అద్భుతంగా ఉన్నాయి. క్లైమాక్స్ సెగలు పుట్టించడం ఖాయం. అజనీష్ బీ లోక్‌నాథ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టాప్ ప్లేస్‌లో ఉంటుందని మరో యూజర్ ట్వీట్ చేశాడు. మాస్ యాక్షన్ థ్రిల్లర్. ఫస్ట్ హాఫ్ మేకింగ్ బాగుంది. సెకండాఫ్‌లో సుదీప్ నుండి ప్రేక్షకులు ఆశించే ఫుల్‌మీల్స్ ఉంటాయి. సినిమాలో సస్పెన్స్ బాగా వర్కవుట్ అవడమే కాకుండా ప్రేక్షకులకు థ్రిల్లింగ్‌గా అనిపించేలా సాగుతుంది.



# అల్లు అర్జున్‌తో నన్ను పోల్చకండి

### బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్

పుష్ప 2 సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌పై బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ మరోసారి ప్రశంసలు కురిపించారు. ఇప్పటికే అల్లు అర్జున్‌పై పలు సందర్భాల్లో బిగ్ బీ ప్రశంసలు కురిపించగా.. తాజాగా మరోసారి బన్నీ గురించి అమితాబ్ మాట్లాడారు. 15 ఏండ్లుగా 'కౌన్ బనేగా కరోడ్‌పతి' ప్రోగ్రామ్‌కు అమితాబ్ హోస్ట్‌గా వ్యవహరిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ షో 16 సీజన్ రీసెంట్‌గా ప్రసారమవుతోంది. ఈ షో తాజా ఎపిసోడ్?లో కోల్?కతాకు చెందిన ఓ గృహిణి కంటెస్టెంట్‌గా హాజరు అయ్యింది. అయితే షోలో భాగంగా అమితాబ్‌తో మాట్లాడుతూ.. తనకు అల్లు అర్జున్, అమితాబ్ అంటే ఇష్టమని తెలిపింది. దీనికి బీగ్ బీ స్పందిస్తూ.. నేను కూడా అల్లు అర్జున్‌కి అభిమానిని. ఆయనతో నన్ను పోల్చవద్దు. ఆయన నటించిన పుష్ప 2 చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా మీరు చూడకపోతే వెంటనే చూసేయండి తాను ఎంతో టాలెంటెడ్ యాక్టర్. తనకు వచ్చిన గుర్తింపులన్నిటికీ పూర్తి అర్హుడు అంటే బిగ్ బీ చెప్పుకోచ్చాడు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,